

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 98

బుధవారం | 29 జనవరి 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





# NBK

PADMABHUSHAN

## నందమూరి బాలకృష్ణ

క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఉన్న మాస్ హీరో. అన్నివేళలా ప్రజలకు అండగా నిలిచే నిబద్ధతగల నాయకుడు. క్యాన్సర్ పేషంట్లను, పేదలను ఆదుకునే ఆప్తుడు. ఒక కొడుకుగా, ఒక భర్తగా, ఒక తండ్రిగా, ఒక సోదరుడిగా, ఒక తాతగా తన బాధ్యతలను ఏనాడూ మరువని వ్యక్తి.

మీకు భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం వచ్చినందుకు మేమందరం ఎంతో గర్విస్తున్నాం.
మీ చుట్టూ ఉండే అందరి జీవితాలకు వెలుగును పంచుతూ... మీరు ఎల్లప్పుడూ ఇలాగే చిరునవ్వులు చిందిస్తూ ఉండాలి.

## జై బాలయ్య!

### నందమూరి మరియు నారా కుటుంబసభ్యులు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీమతి భువనేశ్వరి | శ్రీ నారా లోకేష్, శ్రీమతి బ్రాహ్మణి, దేవాన్ష్ | శ్రీమతి నందమూరి వసుంధరా దేవి
శ్రీ నందమూరి మోక్షజ్ఞ తారక రామ తేజ | శ్రీ మతుకుమిల్లి శ్రీభరత్, శ్రీమతి తేజస్విని, ఆర్యవీర్ | శ్రీ నందమూరి జయకృష్ణ, శ్రీమతి పద్మజ
కీ.శే. నందమూరి సాయికృష్ణ, శ్రీమతి మాధవి మణి | కీ.శే. నందమూరి హరికృష్ణ, శ్రీమతి లక్ష్మి | శ్రీ నందమూరి మోహనకృష్ణ, శ్రీమతి శాంతి
శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీమతి జయశ్రీ | శ్రీ నందమూరి జయశంకర్ కృష్ణ, శ్రీమతి శ్రీదేవి | శ్రీమతి గారపాటి లోకేశ్వరి, శ్రీ జ్ఞానేశ్వర రావు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీ వెంకటేశ్వర రావు | కీ.శే. ఉమా మహేశ్వరి, శ్రీ కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్

# కొత్త శిఖరాలకు భారత క్రీడా రంగం



● 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమే లక్ష్యం
● 38వ జాతీయ క్రీడల ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

డెహ్రాడూన్ : 2036 సంవత్సరంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చే హక్కులను దక్కించుకునేందుకు భారత్ సర్వశక్తులు ఒడ్డుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ఒలింపిక్స్ నిర్వహణ ద్వారా భారత్‌లో క్రీడా రంగం కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్లో 38వ జాతీయ క్రీడల ప్రారంభోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వివరాలను వెల్లడించారు. ఒలింపిక్స్ ఎక్కడ జరిగినా అన్ని రంగాలు వృంజుకుంటాయి. వాటి వల్ల అథ్లెట్లకు ఉత్తమమైన సౌకర్యాలు, వసతులు అందుబాటులోకి వస్తాయి అని ప్రధాని చెప్పారు.దేశంలోని అథ్లెట్లు, క్రీడాకారుల సామర్థ్యాలను పెంచడంపై మేం ఫోకస్ పెట్టాం. తప్పకుండా వారందరికీ దన్నుగా నిలుస్తాం. దేశ వికాసానికి దోహదపడే కీలకమైన విభాగంగా మేం క్రీడలను పరిగణిస్తున్నాం అని మోదీ పేర్కొన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ భావనను బలోపేతం చేసే గొప్ప మాధ్యమం క్రీడలు అని ఆయన తెలిపారు. 2023 సంవత్సరంలో ముంబై వేదికగా జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సమావేశంలోనే 2036 ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ ఆసక్తిని వ్యక్తం చేసింది. భారత ఒలింపిక్ సంఘం చేసిన ఈ ప్రతిపాదనను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నమోదు చేసుకుంది. ఆతిథ్య దేశం ఎంపికపై తుది ప్రకటన వెలువడాల్సి ఉంది.

# జూన్‌లోపు అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ

● క్యూబ్స్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులు ● సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ● టీడీపీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం ● ఏ స్థాయి వాళ్లయినా క్యూబ్స్‌లో సభ్యులుగా ఉండాలని స్పష్టీకరణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే జూన్ లోపు అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చి చెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, పార్టీ ఇన్చార్జ్‌లతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్ళు క్యూబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు. 7 నెలల కాలంలో ఎన్నో. పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్న చంద్రబాబు ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించడం స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని చెప్పారు.

## ప్రతి శనివారం నో బ్యాగ్ డే

### విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్



అమరావతి: త్వరలో ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేయబోతున్నట్లు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దీనికి సంబంధించి విద్యార్థులకు యాక్టివిటీస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలో గత వైకాపా ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో 117 ఉపసంహరణపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేసిన తర్వాత అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించాలన్నారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. త్వరలోనే చేపట్టబోయే ఉపాధ్యాయ బదిలీ చట్టంపై సమావేశంలో చర్చించారు. ఈ అంశంపై ఉపాధ్యాయులు, సంఘాల నుంచి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు. సాంకేతికత సాయంతో ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులకు ఇప్పుడున్న అనేక యాప్‌ల స్థానంలో ఒకటే యాప్‌ను రూపొందించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వాస్తవ సంఖ్యను నిర్ధరించేందుకు అపార్ ఐడీ అనుసంధానంపై ఆరా తీశారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖలో చేపట్టబోయే సంస్కరణలపైనా సమావేశంలో చర్చించారు.

## కర్పూరీ ఠాకూర్ ఆలోచనలతో ముందుకెళ్తే

# బీసీ రాజ్యాధికారం తథ్యం




● జె. పూర్ణచందర్ రావు, రిటైర్డ్ డీజీపీ, ఆంధ్రప్రదేశ్ బీఎస్పీ పార్టీ కోఆర్డినేటర్ ● బీసీలకు రాజ్యాధికారం సాధించేంత వరకు నిరంతర పోరాటం ● బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కర్పూరి ఠాకూర్ ఆలోచనలతో, అతనిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు బీసీలు ఎదిగి రాజ్యాధికారాన్ని సాధించాలని రిటైర్డ్ డీజీపీ పూర్ణచందర్ రావు అన్నారు.బీసీ టైమ్స్, బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన భారత రత్న కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిది గా పాల్గొని ప్రసంగించారు..బీహార్ రాష్ట్రంలో సామాన్య నాయి బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన కర్పూరి ఠాకూర్ నీ ఒక స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళి బీసీలు ప్రజా ప్రతినిదులుగా ఎదగాలని ఆయన కోరారు..తెలంగాణలో ఏ విధంగా అయితే తెలంగాణ ఉద్యమం జరిగిందో ఆ రూపంలో బీసీ ఉద్యమం జరగాలని అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీలు ఎంఎల్ఏ లు కావాలనే ఒక తలంపుతో ముందుకు వెళ్ళినవుడే బీసీలకు అధికారం వస్తుందని అప్పుడు మనకు అనుకూలంగా చట్టాలు తెచ్చుకొని అధికారాన్ని అనుభవించాలనీ పూర్ణచందర్ కోరారు. అధికారం బీసీ లకు పంచినవుడే సమ న్యాయం జరుగుతుందని, సమాజంలో అప్పుడే బీసీ లకు ఆత్మ గౌరవం పెరుగుతుందని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ లేని పక్షంలో భవిష్యత్తులో మీ అధికారాలను గుంజుకోవడం ఖాయమన్నారు.

బీసీలు అడుక్కునే స్థాయి నుంచి మనమే ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరారు. బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని అన్నారు. సమాజంలోని అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు రాజ్యాధికారం వచ్చేంతవరకు అవిశ్రాంతంగా పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, సభాధ్యక్షులు సత్యం వంశరాజ్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్, కర్పూరి ఠాకూర్ పుస్తక రచయితలు బ్రహ్మయ్య, సత్యనారాయణ, వనభట్ల సుబ్బయ్య, ప్రభాకర్, పొలిటికల్ కార్టూనిస్ట్ నారు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐసీడీసీకి రూ.872 కోట్లు విడుదల

● ఏపీఐసీసీ భూములు ఎన్ఐసీడీసీకి బాదలాయింపు ● రూ. 65.40 కోట్లు రూపాయల స్టాంప్ డ్యూటీని మినహాయింపు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వెనుకబడిన రాయలసీమలో పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ట్రస్ట్ కు 872.07 కోట్ల నిధులను నేడు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. కడప జిల్లా చింతకొమ్మ దిన్నె మండలంలోని కొప్పర్తిలో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్ ను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ట్రస్ట్ కు బదలాయించనున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాక్షర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పరిధిలో నడుస్తున్న కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కును, ఇకనుంచి నేషనల్ ఇండస్ట్రియల్ క్యారిడార్ క్రిందికి వెళ్ళనున్నది. ప్రస్తుతం ఏపీఐసీసీ చేతిలో ఉన్న 2595.40 ఎకరాల భూములను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ కు బదిలీ చేయనున్నారు. భూములు బదలాయింపు : ఏపీఐసీసీ నుంచి ఎన్ఐసీడీఐటీకి భూములు బదలాయింపుకు అయ్యే 65.40 కోట్లు రూపాయల స్టాంప్ డ్యూటీని రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. కొప్పర్తి లోని ఏపీఐసీసీ భూములు బదలాయింపు కోసం స్టాంప్ డ్యూటీ కింద 43.60 కోట్లు, రిజిస్ట్రేషన్ రుసుముల కోసం 8.72 కోట్లు, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ కింద మరో 13.08 కోట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన ఈ మొత్తం 65.40 కోట్ల రూపాయలను చెల్లించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇస్తూ, రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్‌పీసీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. భూముల బద్దలాయింపు కాగానే నేషనల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొప్పర్తిలో మౌలిక వసతులకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులను 872.07 కోట్లతో చేపట్టనున్నారు.

# రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



● అభివృద్ధిలో వివాదాలకు వెళ్లొద్దు ● ఎకానమీ సంస్థలతో ఒప్పందం... ● కెసిఆర్ హయంలో ఈ విధంగా పెట్టుబడును రాలేదని అక్కసుతో ఉన్నారు ● పెట్టుబడులను తెచ్చిన ప్రభుత్వంపై అక్కసుతో విమర్శలు ● 1,80,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగాం ● దావోస్ పర్యటనపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు ● రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు : సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది తమ ప్రభుత్వ ప్రయత్నమని సీఎం రేవంతడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారని ఆరోపించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారని విమర్శించారు. తాము విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారని సీఎం రేవంతడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ. 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ఇది భవిష్యత్తులో మన సాంకేతికను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు. విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం. వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాల కంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉంది. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్తో బాధపడుతున్నారు. చాలా సంస్థలు మన పెవిలియన్కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఈస్థాయిలో పెట్టుబడులు రాలేదనే అక్కసుతో ఉన్నారు. ఎనర్జీ పాలసీతోనే తెలంగాణలో పెట్టుబడులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణలో పెట్టుబడులపై కొందరు దుష్ప్రచారం చేశారు. కానీ ఇన్వెస్టర్లు మాపై పూర్తి విశ్వాసం ఉంచారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులతో... వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. స్కిల్ డెవలప్మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం. స్కిల్ డెవలప్మెంట్లో ఇదో అద్భుత పరిణామం అని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఎన్ని విమర్శలు చేసినా సలహా లాగే తీసుకున్నామన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని నిర్ణయించామని అన్నారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ బరిగేలా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్కు చెందిన , మల్టీవాక్ గ్రూప్తో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ఉద్ఘాటించారు. వన్ ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగుపడిందని చెప్పారు.

# నేడు విశాఖలో మాక్ ఎక్సర్ సైజ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎయిర్ పోర్ట్స్ లో తుపాను, వరదలు వంటి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్‌సైజ్ ను బుధవారం విశాఖ విమానాశ్రయంలో నిర్వహించనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈ ఎక్సర్ సైజ్ నిర్వహణ సంసిద్ధతలో భాగంగా ఈరోజు టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినున్నట్లు వెల్లడించారు. ఎన్డీఎంఏ మెంబర్, లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ , మేజర్ జనరల్ ఏకే వర్మ, విశాఖ ఎయిర్ పోర్టు అథారిటీ డైరెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. విశాఖ ఎక్కువగా తుపానులకు ప్రభావితమవుతుందని, 2014లో హుదూద్ తుపాను విశాఖ నగరాన్ని నాశనం చేసిందని హుదూద్ తుపాను వల్ల విశాఖ విమానాశ్రయం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తుపాను ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్ యొక్క ఆవశ్యకత,ప్రాముఖ్యతను గుర్తించి, రేపు (29-01-2025) విశాఖ విమానాశ్రయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిపట్ల ప్రజలు ఎలాంటి భయాందళోనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఇందులో తుపాను సమయంలో ఎలా నడుచుకోవాలనే అనే విషయాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ వలన అన్ని ప్రభుత్వశాఖలు తుపాను, వరదలు వంటి విపత్తులు సంభవించనప్పుడు మరింత సమర్ధవంతంగా ఎదుర్కోని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలమన్నారు. భవిష్యత్ లో విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవడంలో ముఖ్యపాత్ర పోషించే ఎన్డీఎంఏ, ఎస్డీఎంఏ, ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ , సివిల్ డిఫెన్స్, నేవీ, ఫైర్ సర్వీసెస్, పోలీసు, మెడికల్‌హెల్త్ , పిఆర్ఆర్డీ, ఇతర శాఖల అధికారులు,ఆపదమిత్ర వాలంటీర్లు, మాక్ ఎక్సర్‌సైజ్ లో పాల్గొనున్నారు.

## ఏకో ఫ్రెండ్లీ పార్కు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 150 కోట్లు ఖర్చుతో ఏర్పాటు చేసిన ఏకో ఫ్రండ్లీ పార్కును సీఎం రేవంత్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి ప్రారంభించారు. ఈ పార్కులో 1,500 మంది కూర్చునేలా ఇండియాలోనే అతిపెద్ద హంపీ థియేటర్ను ఏర్పాటు చేశారు. 30 అడుగుల ఎత్తులో 20 స్టెయిన్ లెస్ స్టీల్ శిల్పాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రంగారెడ్డి జిల్లా: శంకర్ పల్లి మండలం, ప్రొద్దుటూరులో ప్రపంచంలోనే అతిపెద్ద ఏకో ఫ్రండ్లీ పార్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు నేతలు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ప్రకృతి ప్రేమికుల కోసం నగర శివార్లలో నిర్మించిన అతిపెద్ద ఎకో ఫ్రెండ్లీ ఎక్స్ పీరియం పార్కు ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో రామ్దేవ్రపు 150 ఎకరాలలో ఏర్పాటు చేసిన పార్కులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 వేల జాతులకు సంబంధించిన మొక్కలు ఉన్నాయి. అర్జెంటీనా, ఉరుగ్వే, మెక్సికో, సౌత్ అమెరికా, స్పెయిన్, ఇటలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, థాయ్లాండ్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి అరుదైన మొక్కలు, చెట్లు, రకరకాల స్టోన్స్, అందమైన శిలలు సేకరించి గార్డెన్ను ఏర్పాటు చేశారు. దీని కోసం సుమారు రూ. 150 కోట్లు ఖర్చు చేశారు. ఒక్కో శిల్పానికి రూ. 5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖర్చు చేశారు. 1,500 మంది కూర్చునేలా ఇండియాలోనే అతిపెద్ద హంపీ థియే టర్ను ఏర్పాటు చేశారు. 30 అడుగుల ఎత్తులో 20 స్టెయిన్ లెస్ స్టీల్ శిల్పాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రూ. 50 కోట్లతో 12 ఎకరాలలో మ్యాన్మేడ్ బీచ్ ఏర్పాటు చేశారు. 40 గదులు, 20 కాటేజీలతో సుందరమైన సహజ రిసార్టు ద్వీపంగా తీర్చిదిద్దారు. ప్రీవెడ్డింగ్, పోస్టు వెడ్డింగ్, ఫొటో షూట్లకు ఎక్స్పీరి యంను రామ్దేవ్రపు ఎంతో శ్రమకోర్చి ఏర్పాటు చేశారు. దేశానికి గర్వకారణంగా, రాష్ట్ర ప్రతిష్టకు చిహ్నంగా, హైదరాబాద్కు ఐకానిక్గా ఎక్స్పీరియం ఉంటుందన్నారు.

## టెన్త్‌లో వంద శాతం ఫలితాలు సాధించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కార్పొరేట్ కు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని రాష్ట్ర బీసీ, ఈడ బ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మంగళ వారం రాష్ట్ర సచివా లయంలో మంత్రి సవితను ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రమందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సన్నద్ధతతో పాటు అన్ని సబ్జెక్టుల్లోనూ పాఠాలు రివిజన్ ప్రారంభమైందా..? అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల ఎంతో కీలకమని, విద్యార్థుల విద్యా ప్రగతిపై అధ్యాపకులకు ఇప్పటికే ఒక అవగాహన కలిగి ఉంటారని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షల పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయొద్దన్నారు. టెన్త్ లో వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది కృషి చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన అన్ని రకాల బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగులతో సైతం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆశయ సాధనలో భాగంగా రాబోయే టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎంజేపీ ఉద్యోగులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

## లోకేష్ డీసీఎం అడగడం కరెక్టు కాదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఐటీ మంత్రి నారా లోకేశ్ కి డిప్యూటీ సీఎం. పదవి ఇవ్వాలని పార్టీ శ్రేణులు అడగటం కరెక్ట్ కాదని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. ఇవాళ ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ ఉన్నారని గుర్తుచేశారు. పార్టీ కోసం లోకేశ్ఎంతో కష్టపడి పనిచేశారని, అందులో ఎవరికీ అనుమానం లేదన్నారు. అందుకు తగ్గట్టుగా పార్టీ కూడా సముచిత స్థానాన్నే కల్పించిందన్నారు.దయచేసి ఎవరూ మరోసారి ఈ డిమాండ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. విజయసాయిరెడ్డి రాజీనామా అంశంపైనా బుచ్చయ్య చౌదరి స్పందించారు. అవినీతి అక్రమా లకు పాల్పడిన వారికి ఎవరైనా సరే శిక్షలు తప్పవన్నారు. విజ యసాయి విశాఖపట్నంలో దోపిడీ చేశారని, కాకినాడ పోర్టును అల్లుడుకు దోచిపెట్టా దని అవన్నీ బాధితులకు అప్ప గించాలని డిమాండ్ చేశారు. వైసీపీ రాబోయే రోజుల్లో కను మరుగవుతుందని జోస్యం చెప్పారు. అక్రమాలకు పాల్పడి అధికారం పోయిన తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చిన పార్టీలో చేరడం సరైంది కాదన్నారు.

## నేడు నారా భువనేశ్వరి పీలేరు రాక



పీలేరు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి హెరిటేజ్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అన్నమయ్య జిల్లా పీలేరుకు బుధవారం ఉదయం 10 గంటలకు తిరుపతి రోడ్డులోని యూనిట్ కార్యాలయంలో జరిగే రైతుల మహాసభకు వస్తున్నట్లు ఏరియా మేనేజర్ బి ఆదినారాయణ మంగళవారం తెలిపారు. ఇక్కడ 21-11-1993 లో 35 కిలో లీటర్ల పాలతో ప్రారంభించామని ప్రస్తుతం రోజుకు 35 వేల లీటర్ల పాల సేకరణ జరుగుచున్నదని. భవిష్యత్తులో ఈ సామర్థ్యాన్ని రోజుకు 50 వేల లీటర్లకు పెంచి 50 వేల మంది రైతుల కు సేవలు అందించే యువచనలో ఉన్నామని ఈ హెరిటేజ్ డైరీ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర ఒరిస్సా పంజాబ్ రాజస్థాన్ తమిళనాడు తెలంగాణ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలలో విస్తరించామని అమ్మకాలు కూడా ఆంధ్రప్రదేశ్ హర్యానా కర్ణాటక కేరళ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర న్యూఢిల్లీ ఒరిస్సా తమిళనాడు తెలంగాణ ఉత్తరాఖండ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో అమ్మకాలు జరుగుతున్నాయని వసూళ్లకు ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కలిగించామని ఇతర రాష్ట్రాలతో ఇతర ప్రాంతాల లో ఇతర డైరీలతో పోల్చుకుంటే హెరిటేజ్ నాణ్యమైన పాలు పాలతో తయారు చేసే పదార్థాలు తయారు చేసి సరఫరా చేస్తున్నామని వారికి సబ్సిడీతో పాడి రైతులకు ఫీడు మరియు దాన అందిస్తున్నామని ఆయన తెలిపారు.

## శంబర పోలమాంబకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శంబర పోలమాంబకు మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి పట్టు వస్త్రాలను సమర్పించారు. మంత్రి సంధ్యా రాణి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి నారాయణ రావు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అమ్మవారి పట్టువస్త్రాలు అందించి, ఆలయ సంప్రదాయంతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందించాలని ఆకాక్షించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే మహత్కర భాగ్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.




visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

బుధవారం | 29 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 98
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య ఐ.అమవాస్య సా.6.51, ఉత్తరాషాఢ ఉ.9.08, వర్జ్యం మ.1.05 నుంచి 2.39 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.41 నుంచి 12.24 వరకు

## దేశ అభివృద్ధిలో ఒడిశా
# గ్రోత్ ఇంజన్

● పెట్టుబడి మరియు వ్యాపార అవకాశాలెన్నో ● అభివృద్ధికి కేంద్రంగా అపార సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న రాష్ట్రం ● వాస్తవికతకు ప్రతీకగా అవకాశాల భూమిగా మారనున్న ఒడిశా ● గ్రీన్ ఫ్యూచర్ మరియు గ్రీన్ టెక్‌పై దృష్టి సారిస్తున్నాం ● ఒడిశా పర్యాటకానికి అపారమైన అవకాశాలున్నాయి ● ఉత్కర్ష్ ఒడిశా - మేక్ ఇన్ ఒడిషా కాన్క్లేవ్ 2025లో ప్రధాని మోడీ


6 లో

భువనేశ్వర్లో రెండు రోజుల మెగా బిజినెస్ కాన్క్లేవ్ - 'ఉత్కర్ష్ ఒడిషా: మేక్ ఇన్ ఒడిషా 2025'ను ప్రధాని మోడీ ఆరంభించారు. ఒడిశా భారీ పారిశ్రా మిక విప్లవానికిజనతా మైదాన్‌లో శ్రీకారం చుడుతున్నట్టు మోడీ ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రంలో కొత్త బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాని మోడీ ఒడిశాలో ఐదవ పర్యటన చేయటం విశేషం.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

● నష్టాలతో వారాన్ని ఆరంభించిన భారత స్టాక్ మార్కెట్ ● 592 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ ● 142 పాయింట్ల వృద్ధి నమోదు చేసిన నిఫ్టీ ● బ్యాంకింగ్, ఆటోమొబైల్ రంగాల్లో కొనుగోళ్ల అండ


5 లో

## తెలంగాణలో
# ఏకో ఫ్రెండ్లీ పార్కు

ప్రారంభించిన సీఎం రేవంత్, మెగాస్టార్ చిరంజీవి

● రంగారెడ్డి జిల్లాలో 150 ఎకరాల్లో ఎక్స్‌పీరియం పార్క్‌ను తీర్చిదిద్దిన రాందేవ్ ● తనకు రాందేవ్ రావు అరుదైన మొక్కలు ఇచ్చారని వెల్లడి ● రియల్ ఎస్టేట్ బిజినెస్ కాకుండా, పార్క్‌ను తీర్చిదిద్దారని కితాబు



2 లో

*150 కోట్లు ఖర్చుతో ఏర్పాటు చేసిన ఏకో ఫ్రండ్లీ పార్కును సీఎం రేవంత్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి ప్రారంభించారు. ఈ పార్కులో 1,500 మంది కూర్చునేలా ఇండియాలోనే అతిపెద్ద హంపీ థియేటర్ను ఏర్పాటు చేశారు. 30 అడుగుల ఎత్తులో 20 స్టెయిన్ లెస్ స్టీల్ శిల్పాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.*

## పాత పన్ను విధానానికి
# మంగళం

● బడ్జెట్‌లో బిగ్ బాంబ్ పేల్చబోతున్న నిర్మలా ● ఫిబ్రవరి1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ ● ఈసారి పన్ను మినహాయింపుల ద్వారా వేతన జీవులకు ఊరట

దేశవ్యాప్తంగా మధ్యతరగతి వర్గం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌పై ఆసక్తిగా ఎదురు చూస్తోంది.


6 లో

## కేటీఆర్‌పై కేసు
# పాలనలో భాగమే


● శాఖా పరమైన విచారణ జరుగుతోంది ● విద్యా రంగానికి 25 వేల కోట్లు కేటాయించాము ● విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం ● విధానపరమైన అంశాలపై పోరాటం ఉంటుంది ● చెన్నైలో జరిగిన విద్య సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



7 లో

## అమెరికన్లకు ఆదాయపు పన్ను రద్దు?

● ఎన్నికల హామీ అమలు దిశగా ట్రంప్ ● భారత్, చైనాలపై దిగుమతి సుంకాలు విధిస్తామని ఇప్పటికే ప్రకటన


సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

## కేంద్ర బడ్జెట్‌లో
# రాష్ట్రానికి ప్రాధాన్యం

● కొత్త రహదారుల కేటాయింపు, రహదారుల విస్తరణకు అనుమతులు వచ్చేలా చేయాలి ● రాష్ట్ర పరిస్థితిని వివరించి రాష్ట్రాభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు తీసుకురావాలి ● టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇచ్చేలా, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు అవసరమైనన్ని నిధులు కేటాయించేలా చూడాలని టీడీపీ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.


7 లో

## కొత్త శిఖరాలకు
# భారత క్రీడలు


2 లో

● 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమే లక్ష్యం ● 38వ జాతీయ క్రీడల ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

2036 సంవత్సరంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చే హక్కులను దక్కించుకునేందుకు భారత్ సర్వశక్తులు ఒడ్డుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ఒలింపిక్స్ నిర్వహణ ద్వారా భారత్‌లో క్రీడా రంగం కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## అభివృద్ధిలో వివాదాలకు
# వెళ్లొద్దు

● రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం ● ఎకానమీ సంస్థలతో ఒప్పందం ● కెసిఆర్ హయంలో ఈ విధంగా పెట్టుబడును రాలేదని అక్కస్సుతో ఉన్నారు ● పెట్టుబడును తెచ్చిన ప్రభుత్వంపై అక్కసుతో విమర్శలు ● రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు : సీఎం రేవంత్


2 లో

విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది తమ ప్రభుత్వ ప్రయత్నమని సీఎం రేవంతడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారని ఆరోపించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారని విమర్శించారు.

## అంతా ఇంతే!



ఇప్పట్నించే నామినేటెడ్ పదవులకు ట్రై చేస్తే సరి

## కర్పూరీ ఠాకూర్ ఆలోచనలతో ముందుకెళ్తే
# బీసీ రాజ్యాధికారం తథ్యం

● రిటైర్డ్ డీజీపీ, ఆంధ్రప్రదేశ్ బీఎస్పీ పార్టీ కో - ఆర్డినేటర్, జె. పూర్ణచందర్ రావు, ● బీసీలకు రాజ్యాధికారం సాధించేంత వరకు నిరంతర పోరాటం ● బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు

కర్పూరి ఠాకూర్ ఆలోచనలతో, అతనిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు బీసీలు ఎదిగి రాజ్యాధికారాన్ని సాధించాలని రిటైర్డ్ డీజీపీ పూర్ణచందర్ రావు అన్నారు.బీసీ టైమ్స్, బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన భారత రత్న కార్పూరి ఠాకూర్ జయంతి వేడుకలకు ముఖ్య అదితి గా పాల్గొని ప్రసంగించారు.



2 లో

## టెన్త్‌లో వంద శాతం
# ఫలితాలు సాధించాలి


2 లో

కార్పొరేట్ కు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధిం చాలని రాష్ట్ర బీసీ, ఈడ బ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మంగళ వారం రాష్ట్ర సచివా లయంలో మంత్రి సవితను ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టిపెట్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ వినతి పత్రమందజేశారు.


# సిఐడికి సుప్రీం నో


6 లో

● సుప్రీం కోర్టు లో చంద్రబాబుకు భారీ ఊరట ● ఇదొక పనికి మాలిన పిటిషన్ అని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు ● న్యాయ వాది మణీంద్ర సింగ్‌పై జస్టిస్ తీవ్ర ఆగ్రహం● ఇలాంటి చెత్త కేసు సీనియర్లు హాజరవుతారా? అని నిలదీత ● సిబిఐకి కేసులు అప్పగించాలన్న పిటిషన్లు తిరస్కరణ

సూర్య
హైదరాబాద్
బుధవారం
29 జనవరి 2025






సౌర కుటుంబంలో భూగోళం ఒక ప్రత్యేక గ్రహం. జీవకోటి, నీటి ఊటల సంపదల నెలవు భూమాత. ధరిణిపై అత్యద్భుతాలు ఎన్నో, చూసే అవకాశాలు లేనివి ఎన్నో. "చూడగలిగిన వారికి చూసినంత" కనుల విందును వడ్డిస్తుంది నేల తల్లి. పారే సెలయేర్లు, నీలి సముద్రాలు అలల హొయలు. హరిత తివాచీలా పరిచినట్లు చెట్టు చేమలు. అపూర్వ మానవ కట్టడాలు, ఊహకందని సముద్ర జలాల పొట్టన దాగిన వింత జీవులు. జీవితాంతం చూసినా ఇంకా చూడాల్సినవే అధికం.

అలాంటి భౌగోళిక సహజ, చారిత్రక, మానవ సంబంధమైన అసంఖ్యాక అంశాలను పిల్లలకు, పెద్దలకు, విద్యావేత్తలకు, చారిత్రక నిపుణులకు, పర్యాటకులకు, అన్వేషులకు అవగాహన పరచడానికి ప్రతి ఏట 27 జనవరి రోజున "జాతీయ భౌగోళిక దినోత్సవం(నేషనల్ జియోగ్రాఫిక్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 27 జనవరి 1888న "జాతీయ భౌగోళిక సంఘం" ఏర్పడడంతో పాటు అదే రోజు "జాతీయ భౌగోళిక మ్యాగజీన్" ప్రారంభమైన నేపథ్యానికి గుర్తుగా 27 జనవరిన ఈ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా మారింది. జాతీయ భౌగోళిక దినం–2025 ఇతివృత్తంగా "రహస్యాల అన్వేషణ : భూగోళంపై దాగిన

## భూగోళ అద్భుతాలను అన్వేషిద్దాం !

అద్భుతాల ఆవిష్కరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు మనం చూడని, చూడలేని పర్యావరణ ప్రత్యేకతలు, అరుదైన జీవజాతులు, సాంస్కృతిక ఆచారవ్యవహారాలను చూసి, తరించి, జ్ఞానం పొంది జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి కృషి చేయాలనే అవగాహనను ప్రచారం చేయడమే ఈ దినోత్సవ ప్రత్యేకత అని అర్థం చేసుకోవాలి.

జాతీయ భౌగోళిక దినం వేదికగా మ్యూజియమ్ల సందర్శనం, వైజ్ఞానిక శాస్త్ర పరిజ్ఞానం, ప్రకృతి అందాల వేట, చారిత్రక ప్రదేశాల పరిచయం, మానవ వైవిధ్య సంస్కృతి సంప్రదాయాలను చర్చించడంతో పాటు చరిత్రకారులు, ప్రముఖ ఫోటోగ్రాఫర్లు, సాహసికులు, శాస్త్రవేత్తలను సముచితంగా సన్మానించడం లాంటి కార్యక్రమాలు జరగాలి. భౌగోళిక అద్భుతాలను నిరంతరం ఆవిష్కరిస్తున్న అన్వేషులను ఆరాదిద్దాం, వీలు చేసుకొని, టైమ్ చూసుకొని భౌగోళిక రహస్యాల గుట్టు విప్పుదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## వన్నె తగ్గుతున్న పద్మాలు

గతంలో పద్మశ్రీ అన్నా , పద్మభూషణ్ అన్నా ఎంతోవిలువ ఉండేది. సమాజానికి రకరకాల సేవలుచేసిన వారికి గుర్తింపుగా ఇచ్చేవారు.రానురాను ఆ పద్మాలవన్నె తరిగిపోతున్నట్లుగా భావించాల్సివస్తుంది. ఆమధ్య క్రా బిళ్ళ ఆడుకునే వ్యక్తి సచిన్ టెండూల్కర్ కి భారతరత్న ఇచ్చారు . జనం ఆశ్చర్యపోయారు. ఇపుడు కుల సంఘ నాయకులకు ,ఆవారా గాళ్లకు ,మతోన్మాదులుకి పద్మశ్రీ లు ఇవ్వటంచూసి జనము నవ్వుకుంలటున్నారు. ఓట్లకోసం పద్మశ్రీలు ఇస్తున్నట్లుగా ప్రజలు అనుకుంటున్నారు.

2006 ప్రాంతంలో అమెరికాలో లాస్ ఏంజిల్స్ లో మాడుగుల నాగ పణి శర్మ అనేవ్యక్తి అక్కడి ఆడవారిచేత తన్నులు తిన్నాడు. అక్కడిఆడవారు ఆయనమీద కేసుపెట్టారు. నాగపణి శర్మ ఇండియాకు వచ్చి తనపై కేసుపెట్టినవారిని శపిస్తానని ప్రకటన ఇచ్చాడు. ఇపుడు ఆయనకు పద్మశ్రీ ఇచ్చారు. ఈపద్మశ్రీ ఎవరికోసం ఇచ్చినట్లు.? ప్రజాధనం ఇలా వృధాచేయ్యమని ఈ ప్రభుత్వానికి ఎవరు అధికారం ఇచ్చారు ? కనుక ఇలాంటివ్యక్తికి ఇచ్చిన " పద్మశ్రీ " ని రద్దుపరచాలి.

ఈప్రభుత్వం భేతాళ మాంత్రికులకు ,బాబాలకు స్వాములకు ప్రాధాన్యత ఇస్తున్నట్ల గా అనిపిస్తుంది. అశాస్త్రీయ–ంమైన పుష్కరాలకు ప్రభుత్వం ప్రాముఖ్యత యిస్తుంది. ప్రపంచము శాస్త్రసాంకేతిక రంగాలలో ఎంతోముందుకుపోతుంది.కానీ మనము మాత్రం వళ్లంతా బూడిదపూసుకొని ,వికృతాకారంతో కనిపించే నగ్నసాదువులకు వాళ్లొక అవతారపుషుల్లా కీర్తింన్చేస్తాయికి ఎగబాకుతున్నాము. సిగ్గుపడాలి.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

# దక్షిణ భారతదేశంలో సుప్రీం బెంచ్ అవసరమే...!



■ భౌగోళికంగా సుప్రీం కోర్టు దూరం ■ పెరుగుతు న్న పెండింగ్ కేసులు ■ సుప్రీం కోర్టు కు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాస ■ దక్షిణ భారత దేశ ప్రజల కు చాలా ఉపయుక్తం ■ బెంచ్ ఏర్పాటు తో తీర్పులు త్వరిత గతిన రావటానికి ఆస్కారం

-బొమ్మరగొని కిరణ్ ఫిషర్
7989381219

భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు, దేశంలో మూడంచెల న్యాయ వ్యవస్థ మనకి ఉంది, అందులో జిల్లా కోర్టు లు, హైకోర్టు లు, మరియు సుప్రీం కోర్టు, జిల్లా స్థాయిలో న్యాయం దొరకకపోతే, రాష్ట్ర హైకోర్టుకు అప్పీల్ కు వెళ్ళవచ్చు, హైకోర్ట్ లో న్యాయం దొరకపోతే అంతిమ న్యాయ స్థానం అయిన సుప్రీం కోర్టు కు వెళ్ళాల్సి వెళ్ళవచ్చు, ఇలా మూడు రకాలుగా మన దేశంలో న్యాయ వ్యవస్థ పని చేస్తుంది, అయితే సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సి వస్తే ఢిల్లీ కి వెళ్ళవలసి ఉంటుంది. అయితే ఎంతో మంది దక్షిణ భారతదేశ ప్రజలు సుప్రీం వెళ్ళాలంటే చాలా వ్యయ ప్రయాసలుతో కూడుకున్న పనిగా ఉంది ఆని చెప్పాలి

దేశ వ్యాప్తంగా జూనియర్ సివిల్ కోర్టు స్థాయి నుండి సుప్రీం కోర్టు వరకు ఏటా ఏటా పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయి, గత ఏడాదికి ఐదు కోట్లకు పైన కేసులు పెండింగ్ లోనే ఉన్నాయి, అందులో ముప్పై ఏళ్లకు పైబడిన కేసులు హై కోర్టు మరియు జిల్లా స్థాయిలో లక్షన్నర పైనే ఉన్నాయి, ఇందులో భూమి, ప్రాపర్టీ సంబంధిత కేసులు 66 శాతం మేర ఎక్కువగా ఉన్నాయి,ఒక్క సుప్రీం కోర్టు లోనే 80 వెలకు పైనే పెండింగ్ లో ఉన్నాయి, గత నాలుగేళ్లలో 14 వేలకు పైగా పెరిగాయి, ఇందులో ఎక్కువ శాతం సివిల్ నమోదు అవుతున్నాయి, దీనికి ప్రధాన కారణం గా జడ్జీల కొరత ఎక్కువగా కనిపిస్తుంది, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ కక్షి దారులు తిరుగుతూనే ఉన్నారు.

వాస్తవానికి సుప్రీం కోర్టు లో కేసు వేయాలని ఎంతో మంది కక్షిదారులకు ఉంటుంది, కానీ సుప్రీం కోర్టు ఉన్నది మాత్రం డిల్లీలో, అయితే దక్షిణ భారతదేశ ప్రజలు ఢిల్లీకి వెళ్లి అక్కడ ఉన్న వకీల్ పట్టుకొని కేసులు వెయ్యాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని చెప్పాలి, ఎందుకంటే ఉదాహరణ కు తమిళనాడు ప్రజలు వెళ్ళాలంటే తమిళనాడు నుండి, డిల్లీకి 2428 కిలోమీటర్లు ఉంది, అంటే దాదాపు ప్రయాణం విమానం లో వెళ్లిన ఖర్చు అధికంగా వస్తుంది, ఒకవేళ ట్రయిన్ లో వెళ్లిన మూడు నుండి నాలుగు దినాలు కనీసం పడుతుంది, వెళ్లి అక్కడ ఉన్న న్యాయవాదులను సంప్రదించి అక్కడ ఉండి, అక్కడ వాతావరణం పడకపోవడం మరియు, మళ్ళీ వాయిదలకు తిరగాలంటే పుణ్య కాలం కాస్త పూర్తి అయిపోతుంది, కాబట్టి అదే తంతు దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, అదేవిధంగా పడమర దిక్కున ఉన్న రాష్ట్రాలకు సైతం చాలా కష్టమైన పనే అని చెప్పుకోవచ్చు, అటు ఈశాన్య రాష్ట్రాల్లో కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం అని చెప్పవచ్చు.

**దక్షిణ భారతంలో బెంచ్:**

సుప్రీం కోర్టు మరొక బెంచ్ ను దక్షిణాన పెడితే దక్షిణ భారతదేశ ప్రజలుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని చెప్పొచ్చు, అందులో హైదరాబాద్ కేంద్రంగా పెడితే దక్షిణాన ఉన్న కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, రాష్ట్రాల్లో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఉంటారు కాబట్టి స్థానిక చట్టాలకు అవలలోకం చేసుకొని వెను వెంటనే తీర్పులు చెప్పే అవకాశం మెండుగా ఉంటాయి, గతంలో 2009 లో 229 వ "లా కమిషను రిపోర్ట్" కూడా రీజినల్ సుప్రీం కోర్టు బెంచ్ లు పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, అందులో హైదరాబాద్, కొలకత్తా, ముంబాయి, చెన్నై, లాంటి ప్రాంతాల్లో, రాజ్యంగేతర వంటి కేసులు వినడానికి పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, కాబట్టి సౌత్ లో బెంచ్ పెడితే సుప్రీం కోర్టు లో ఉన్న కేసులు అన్నీ ఆయా బెంచ్ లకు వెళ్లి తీర్పులు వెంటనే రావటానికి ఆస్కారం ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఎంతో మంది సుప్రీం కోర్టు వెళ్ళడానికి వీలు కలుగుతుంది, కాబట్టి దక్షిణ భారతదేశంలో మరో బెంచ్ పెట్టాలని కోరుకుందాం.

# ప్రభుత్వ నిర్ణయాలు పేద బడుగుల పాలిట శాపాలు

■ రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడుగులు ■ పథకాల పేర్లు, మంజూరు కార్డులపై సిఎం, పిఎం ఫోటోలెందుకు? ■ ప్రధాని ఇళ్ల పథకానికి ఇందిరమ్మ పేరేంటని బిజేపి అభ్యంతరాలు ■ అసలు రాష్ట్రాలకు నిధులే ఇవ్వబోమంటూ బండి ఘీంకారాలు

కార్యక్రమాలలో తమ నేతల ఫోటోలు లేవంటూ పార్టీల గలాటాలు



డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
9290826988

తెలంగాణ రాష్ట్రం లోని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే డబుల్ బెడ్ రూం లకు ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెట్టామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.వెంటనే కేంద్ర మంత్రి గా ఉన్న బండి సంజయ్ స్పందిస్తూ పేదలకు ఇచ్చే ఇళ్ళకు ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెట్టామని అంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయమని ఖరాఖండిగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం ఎవరి పేరు అంటే వాళ్ళ పేరు పెట్టొద్దని చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న రేషన్ కార్డులలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలు మాత్రమే ముద్రిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో తప్పకుండా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాలకు రేషన్ కార్డులను పంపిణీ చేయకపోతే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తామే స్వయంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని చెప్పారు.

సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు ఉచిత పథకాలు లేని పోని ఆశలు,ప్ర లాభాలకు గురిచేసి మోసం చేసి ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిందని అధికారం లోకి రాగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీ లను పూర్తిగా విస్మరించిందని విమర్శిస్తున్నారు.రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పిందని ఆచరణలో మాత్రం అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉద్యోగులకు రావాల్సిన ఐదు డి.ఏలు పెండింగ్లో ఉన్నాయని,పి.ఆర్సీ గడువు ముగిసి సం వత్స రానికి పైగా అయినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పి.ఆర్సీ ఇవ్వడం లేదని, పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కమ్యూటేషన్, గ్రాట్యుటీ, జీ.పి.ఎఫ్ మొదలైనవి ఏమి రావడం లేదని విమర్శిస్తున్నారు.

ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఏ కార్యక్రమమైన రాజకీయ ప్రయోజనాల కోసమే తపిస్తున్నట్లు కన్పిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమమైనా ప్రధాన మంత్రి ఫోటో లేదని బిజెపి నాయకులు గొడవ పడటం, బి.జె.పి.నాయకులు చేసిన కార్యక్రమాలలో ముఖ్యమంత్రి ఫోటో లేదని కాంగ్రెస్ నాయకులు గొడవ చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురించి బి.జె.పి. పార్లమె ంట్ సభ్యుడు చేసిన కామెంట్స్ ( వ్యంగ్యంగా వ్యాఖ్యాని చడం) వలన కాంగ్రెస్ నాయకులు బి.జె.పి.కార్యాలయం మీదకు లాఠీలు, జెండా కర్రలతో దాడులు చేయడం, దానికి ప్రతికార చర్యగా బి.జె.పి. నాయకులు కాంగ్రెస్ కార్యాలయం మీదకు దాడికి ప్రయత్నిం చారు.పోలీసులు అడ్డుకోవడంతో రాళ్ళను, ఇటుకలను ఇసురు కుంటూ పెద్ద గొడవ చేసారు.ఆ దృశ్యాలన్ని ఎలక్ట్రానిక్ మీడియా లో సోషల్ నెట్వర్కింగ్ వెబ్సైట్ లలో, వాట్సాప్ ట్విట్టర్ గ్రూపుల్లో వైరల్ గా మారింది.

ఈ విధంగా అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా అధికారంలో లేనప్పుడు మరో విధంగా మాట్లాడుతు ప్రజలను గందరగోళ పరుస్తున్నారు.రైతులను, మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రతిపక్ష పార్టీల నాయకులు రెచ్చగొట్టి ప్రజా ప్రయో జ నాలనుదెబ్బ తీసే విధంగా రాజకీయ పలుకుబడి సంపాదించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాలకు దక్కకుండా చేసే మీ రాజకీయాలను ఆపాలని కోరారు.

రణరంగం చేస్తాం,అగ్ని గుండం గా మారుస్తాం, ఐదు నిమిషాలు సమయం మిస్తే ఒక వర్గమే లేకుండా అంతం చేస్తాం అగ్ని రాజేస్తాం తడాఖా చూపిస్తాం,మా ప్రాంతంలో అడుగు పెడ్తే కాళ్ళు ఇరగగొడ్తాం, లొట్ట పీసు కేసులు,, లొట్ట పీసు ముఖ్యమంత్రి, ప్రజలను రెచ్చగొట్టి మా సత్తా చూపిస్తాం లాంటి రెచ్చగొట్టే మాటలతో తమ అనుచరులను ఇంకా రెచ్చగొడుతున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఇలా మాట్లాడటం మంచి పద్ధతి కాదు.

# అన్యాయాన్ని నిలదీస్తున్న యువత



29 డిసెంబర్ 2024 ఆదివారం నాడు, బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కంబైన్డ్ (ప్రిలిమినరీ) పోటీ పరీక్షని రద్దు చేయాలని కోరుతూ బీహార్ పోలీసులు యువతపై లాఠీ ఛార్జ్ చేశారు. పాట్నాలో నిరసన తెలుపుతున్న అభ్యర్థులను చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ క్యానన్లను కూడా ప్రయోగించారు.బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాష్ట్రంలోని 912 కేంద్రాలలో డిసెంబర్ 13న ఇంటిగ్రేటెడ్ 70వ కంబైన్డ్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించింది. అనేక కేంద్రాల్లో 3.28 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. రాష్ట్ర పరిపాలనలో పోస్టుల భర్తీకి ఈ పరీక్ష. ఏదేమైనప్పటికీ, పాట్నాలోని ఒక కేంద్రంలో పరీక్ష – బాపు పరీక్షా పరిసార్ – సెంటర్లో పేపర్ లీక్ అయిందనే నివేదికలు పరీక్షలకు అంతరాయం కలిగించడంతో రద్దు చేయబడింది. ఆ కేంద్రంలో పునఃపరీక్ష కోసం జనవరిలో కొత్త తేదీని ప్రకటించా రు.పరీక్షకు హాజరైన వందలాది మంది అభ్యర్థులు డిసెంబరు 18 నుండి పాట్నాలోని గార్దానీబాగ్ ప్రాంతంలో ఆందోళన చేస్తున్నారు, రాష్ట్రవ్యాప్తంగా పరీక్షను రద్దు చేసి మళ్లీ పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొన్ని ఇతర కేంద్రాలలో కూడా ప్రశ్నపత్రం లీక్ అయిందన్న నివేదికల ఆధారంగా నిరసనలు జరిగాయి, అయితే ఇతర ప్రదేశాలలో ప్రశ్నపత్రాలను పంపిణీ చేయడంలో జాప్యం జరిగింది. అయితే బీపీఎస్సీ అధికారులు మాత్రం ఒకే ఒక కేంద్రంలో లీక్ను అంగీకరించారు.దాదాపు 2 వారాల నిరసనల తర్వాత డిసెంబర్ 29న నిరసనకారులు ముఖ్యమంత్రి కార్యాల యానికి మార్చ్ నిర్వహించారు. నిరసన తెలుపుతున్న అభ్యర్థులు ముఖ్యమంత్రిని కలవాలని డిమాండ్ చేశారు మరియు ఆయన తమను కలిసే వరకు తమ నిరసనలు కొనసాగించాలని నిర్ణయించు కున్నారు. మార్చ్ను భగ్నం చేసేందుకు పోలీసులు ఆందోళనకా రులపై లాఠీలు, బాష్పవాయువులతో దాడి చేశారు.

యువత కోపం,నిరాశ చాలా లోతైనది. పరీక్ష పేపర్ లీక్కు సంబంధించిన ప్రతి సంఘటన యువత జీవితాల్లో విధ్వంసం కలిగిస్తుంది. అటువంటి ప్రతి సందర్భంలో, లక్షల మంది అభ్యర్థులు కొన్ని వందల ఉద్యోగ ఖాళీలకు అర్హత సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. యువత వారి కుటుంబాలు ఈ పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి కోచింగ్ తరగతులకు పెద్ద మొత్తం లో డబ్బు ఖర్చు చేస్తాయి. అధికారుల అండదండలతో పని చేసే ఈ పరీక్ష పేపర్ లీకేజీల్లో నేర గాళ్ల ముఠాలు, భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్న సంగతి తెలిసిందే. అభ్యర్థులు తమ ప్రయత్నాలన్నీ ఫలించలేదని తెలుసుకున్నప్పుడు నిస్సహాయంగా భావిస్తారు. ఉద్యోగం కోసం నిరాశాజనకమైన ఆశతో మళ్లీ వేదనను అనుభవించాల్సి వస్తుంది.ముఖ్యమంత్రి నుండి జవాబు దారీతనం కోరే హక్కు యువతకు ఉంది. నిరసన తెలుపుతున్న యువతపై పోలీసుల అణచివేతకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించాలి. లక్షలాది మంది యువత జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసినందుకు ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాలి.

యువత ఎదుర్కొంటున్న భారీ నిరుద్యోగం మరియు భయంకరమైన అనిశ్చిత భవిష్యత్తు మన దేశంలో ప్రబలంగా ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క ఫలితం. ఈ వ్యవస్థ పాలక పెట్టుబడిదారీ వర్గ లాభాలను పెంపొందించడానికి మాత్రమే పనిచేస్తుంది. ప్రజల జీవనోపాధి భద్రతపై ఎలాంటి ఆందోళన లేదు. రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీలు పాలక వర్గం సేవలో పనిచేస్తాయి. పాలకవర్గం యువతకు మంచి నాణ్యమైన విద్య, శిక్షణ ఉపాధిని కల్పించడంలో ఆసక్తి , సామర్థ్యం కలిగి ఉండదు.విద్య, జీవనోపాధి, అందరికీ సురక్షితమైన భవిష్యత్తు కల్పించే భరోసా కల్పించాలి.

**పరీక్ష పేపర్ లీక్ చరిత్ర :** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) ప్రశ్నపత్రం లీక్ కావడం ఇదే తొలిసారి కాదు. ఇది అంతకుముందు మే 8, 2022న జరిగింది మరియు దానిని రద్దు చేయాల్సి వచ్చింది. అంతేకాదు ప్రశ్నపత్రం లీక్లు దేశవ్యాప్తంగా సర్వసాధారణంగా మారాయి. పాట్నా మరియు దేశవ్యాప్తంగా ఇతర ప్రదేశాలలో నేషనల్ ఎలిజిబిలిటీ–కమ్–ఎంట్రన్స్ టెస్ట్ (అండర్ గ్రాడ్యుయేట్) 2024 పేపర్ లీక్ కేసు అత్యంత ఇటీవలి మరియు అపఖ్యాతి పాలైన కేసు. ఇది వ్యవస్థీకృతం కాదనే కారణంతో రద్దు లేదా పునఃపరీక్షను రద్దు చేయడాన్ని సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.2023లోనే పబ్లిక్ పరీక్షల ప్రశ్నా పత్రాల్లో కనీసం 10 పేపర్ లీక్లు జరిగాయి. ఇది అన్ని రాష్ట్రాలలో జరిగింది మరియు జరుగుతూనే ఉంది. ఇక్కడ కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ యొక్క హిందీ ప్రశ్నపత్రం మరియు అసిస్టెంట్ ఇంజనీర్ రిక్రూట్మెంట్ పరీక్ష యొక్క పేపర్ లీక్ అయ్యాయి, ఇది చివరికి వారి రద్దుకు దారితీసింది. ఆ సంవత్సరం, అస్సాం – హైస్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పరీక్షలు, మహారాష్ట్ర – హయ్యర్ సెకండరీ సర్టిఫికేట్ మ్యాథమెటిక్స్ పేపర్ మరియు రాజస్థాన్ ఎలిమెంటరీ టీచర్స్ పరీక్షా పత్రం, ఇతర ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయి. పరీక్షా పత్రాల లీక్ల సంఖ్య పెరుగుతుండడం ప్రస్తుత వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన సమస్యను సూచిస్తుంది.

ఆళవందార్ వేణు మాధవ్
8686051752

# ప్రజాసంక్షేమమే ఊపిరిగా సేవలు అందిస్తున్న వార్తాపత్రికలు !

**(29 జనవరి "భారతీయ వార్తా పత్రికల దినోత్సవం" సందర్భంగా)**

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ ముడిచుకుపోయి పలకరిస్తుంది. ప్రతి రోజు ఉదయం వార్తల విందును వడ్డిస్తుంది. దినపత్రిక చూడని రోజు ఏదో తెలియని వెలితి వెంటాడుతుంది. వార్తాపత్రిక రాని వేళ మనసు నిలవదు, దినచర్య సజావుగా సాగదు. కాఫీ చప్పరిస్తూ పేపర్ చదివితే ఆ మజానే వేరు. దినపత్రిక ఉషోదయాన చదవడమనే అలవాటు ఉన్న వారు ఎందరో. ప్రజాస్వామ్య సౌధానికి, పార్లమెంటరీ వ్యవస్థకు 4వ పిల్లర్గా పిలువబడే మీడియా నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఇలాంటి పలు రకాల మీడియాల్లో వార్తాపత్రికలు ప్రముఖంగా నిలబడుతూ ప్రతిదినం ప్రపంచ వార్తలను మన కళ్ల ముందు ఉంచుతాయి. దేశ గళాలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పటిష్టమైన వారధిగా పత్రికలు సేవలు చేస్తున్నాయి. అవినీతిని బయట పెట్టడం, అక్రమార్కుల భరతం పట్టడం, సమ్మిళిత అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలవడం, పేదల పక్షాన నిలబడి పోరాడడం లాంటి ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్న వార్తాపత్రికల మనుగడను నేటి డిజిటల్ సాంకేతిక వేదికలు మసకబార్చుతున్నాయి.

భావ ప్రకటన స్వేచ్ఛకు ప్రతిరూపంగా వార్తాపత్రికలు నిలవాలి. నేటి ఆధునిక భారతంలో వార్తాపత్రికలు ప్రభుత్వాలకు వంత పలకడం, ఏదో ఒక పక్షాల నిలిచి వార్తలను తమకు అనుకూలంగా రాయడం లాంటి పోకడలతో ప్రజల్లో వార్తాపత్రికల మీద ఉన్న సదాభిప్రాయాన్ని సన్నగిల్లేలా చేస్తున్నానే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. విలువలతో కూడిన నిష్పక్షపాత వార్తలను అందించే పత్రికలు రోజు రోజుకు తగ్గుతున్నాయనే అభిప్రాయం కూడా క్రమంగా బలపడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు వాపోతున్నారు.

**భారత తొలి వార్తాపత్రిక 'హిక్కీస్ బెంగాల్ గెజిట్':** మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సామాజిక న్యాయాలు, ప్రభుత్వ పాలనలో మంచి చెడ్డలు, పౌరసమాజాన్ని జాగృత పరచడం, పౌరులకు అవసర సమాచార వితరణ లాంటి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నేటి వార్తాపత్రిక ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడంతో పాటు జర్నలిస్టులు, ఎడిటర్లు, పబ్లిషర్ల అమూల్య సేవలను ప్రస్తుతించడానికి ప్రతి ఏట 29 జనవరి రోజున మన దేశంలో "భారతీయ వార్తాపత్రికల దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. భారతదేశంలో తొలిసారి జేమ్స్ ఆగస్టస్ హెక్కీ నాయకత్వంలో "హిక్కీస్ బెంగాల్ గెజిట్" అనే వారపత్రిక కలకత్తా నుంచి 29 జనవరి 1780న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేయడం కూడా జరిగింది. అందువల్లనే "భారతీయ వార్తాపత్రికల పితామహుడి(ఫాదర్ ఆఫ్ ఇండియన్ న్యాయూ పేపర్స్)"గా జేమ్స్ అగస్టిన్ హిక్కీని పిలవడం జరుగుతున్నది.

**వార్తాపత్రికల ప్రాధాన్యం:** ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరుగకుండా 'వాచ్డాగ్' వలె పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం లాంటి అనేక ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తున్న వార్తాపత్రికలు మానవాళి నిత్యజీవితంగా ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రయోజనాలకు తోడుగా ప్రజలను విద్యావంతులుగా మార్చడం, చదివే కళను పెంచి పోషించడం, సమాచార జ్ఞాన నైపుణ్యాలను పెంచడం, పారిభాషిక పదకోశాలను పెంచడం, భాషపై పట్టు సాధించే సాధనాలుగా ఉపయోగం, సమకాలీన సమస్యలను లోతుగా విశ్లేషించడం, పౌరసమాజ మంచి చెడ్డలను బయట పెట్టడం, రహస్య చీకటి ఒప్పందాలను బయట పెట్టడం లాంటి పలు అదనపు ప్రయోజనాలను వార్తాపత్రికలు కలిగి ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛయే ప్రజాస్వామ్యం అని, జర్నలిజం లేకుండా నిజమైన స్వేచ్ఛరాదని తెలుసుకుందాం. సమ్మిళిత సామాజిక అభివృద్ధికి పత్రికలు ఉత్ప్రేరకాలు అని, వార్తాపత్రికలు ప్రజలకు అమూల్య సేవకులని భావించాలి.

**వార్తాపత్రికలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు:** డిజిటల్ టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్లైన్ పత్రికలు, సోషల్ మీడియా పోస్టింగ్స్తో పాఠకుల్లో వార్తాపత్రికల పట్ల దృష్టికోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్ వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టీవీ చానెల్స్ 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, ప్రాంతీయ భాషలు పుట్టుకురావడం, డిజిటల్ వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్ సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, తటస్థ పాత్రలో పత్రికలను నడపడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయానుకూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనలతో ప్రోత్సహించడం, మెరుగైన ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి.

వేగవంతమైన డిజిటల్ నరుడికి పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని "భారతీయ వార్తాపత్రికల దినోత్సవ" వేదికగా పౌర సమాజం పత్రికను ఆదరిస్తూ, అన్ని విషయాలను అంశాలను అవగాహన చేసుకుంటూ బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం, మన వార్తాపత్రికలను మనమే కాపాడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# మౌనీ అమావాస్యతో అయోధ్యకు భక్తుల తాకిడి



ప్రయాగ: మహా కుంభమేళ 2025 సందర్భంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి భక్తులు, పర్యాటకులు పోటెత్తుతున్నారు. జనవరి 23న ప్రయాగ్రాజ్లో కుంభమేళా ప్రారంభం కాగా.. 15 రోజుల్లో 15 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉంటే ఈ నెల 29న మౌని అమావాస్య ఉండటంతో పెద్ద ఎత్తున భక్తులు కుంభమేళకు ముందస్తుగానే తరలి వచ్చారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రముఖ పుణ్యక్షేత్రాల కు భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిపోయింది. ఇందులో మరీ ముఖ్యంగా అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కడుతున్నారు. కుంభమేళ సందర్భంగా అయోధ్య కు వెళ్లే భక్తుల కోసం రైల్వే, స్థానిక రవాణా సంస్థలు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ప్రయాగ్ రాజ్ నుంచి అయోధ్యకు కేవలం 160 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండటం.. రవాణా సదుపాయాలు మెరుగ్గా ఉండటం తో కుంభమేళాకు వచ్చిన 10 శాతం భక్తులు నేరుగా అయోధ్యకు వెళ్తున్నారు. అలా కాకుంటే ముందుగానే అయోధ్యను దర్శించుకొని ప్రయాగ్ రాజ్ వెళ్తున్నారు. దీంతో ఆదివారం ఉదయం నుంచి అయోధ్యకు భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. అయోధ్య పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. దీంతో ఆలయంలో 24 గంటల పాటు భక్తులకు దర్శనాలు చేసుకునేల అధికారులు ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

# దేశ అభివృద్ధిలో గ్రోత్ ఇంజన్‌గా ఒడిశా

- పెట్టుబడి మరియు వ్యాపార అవకాశాలెన్నో ఇక్కడ
- అభివృద్ధి కి కేంద్రం గా అపార సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న రాష్ట్రం
- వాస్తవికతకు ప్రతీకగా అవకాశాల భూమిగా మారనున్న ఒడిశా
- గ్రీన్ ఫ్యూచర్ మరియు గ్రీన్ టెక్ పై దృష్టి సారిస్తున్నాం
- ఒడిశా పర్యాటకానికి అపారమైన అవకాశాలున్నాయి
- ఉత్కర్ష్ ఒడిశా - మేక్ ఇన్ ఒడిషా కాన్క్లేవ్ 2025 లో ప్రధాని మోడీ



భువనేశ్వర్: భువనేశ్వర్లో రెండు రోజుల మెగా బిజినెస్ కాన్క్లేవ్ – 'ఉత్కర్ష్ ఒడిషా: మేక్ ఇన్ ఒడిషా 2025'ను ప్రధాని మోడీ ఆరంభించారు. ఒడిశా భారీ పారిశ్రామిక విప్లవానికిజనతా మైదాన్ లో శ్రీకారం చుడుతున్నట్టు మోడీ ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రంలో కొత్త బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాని మోడీ ఒడిశాలో ఐదవ పర్యటన చేయటం విశేషం. ఈ బిజినెస్ సమ్మిట్ ద్వారా, ఒడిశా ప్రభుత్వం బలమైన పారిశ్రామిక మౌలిక సదుపాయాలను సృష్టించి, 2036 నాటికి దేశంలోని టాప్-5 ఆర్థిక రాష్ట్రాలలో స్థానం సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం రూ. 5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షిస్తుంది మరియు తత్ఫలితంగా 3.5 కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది. లక్ష ఉపాధి అవకాశాలు కల్పించే ఆస్కారం ఉందని చెప్పారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రవాసీ భారతీయ దివస్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తాను వచ్చిన విజిట్ని గుర్తు చేసుకుంటూ 2025 జనవరి నెలలో ఒడిశాలో తాను పర్యటించడం ఇది రెండోసారి అని అన్నారు. ఒడిశాలో ఇప్పటి వరకు జరిగిన అతిపెద్ద వ్యాపార శిఖరాగ్ర సమావేశం ఇదేనని పేర్కొన్న శ్రీ మోదీ, మేక్ ఇన్ ఒడిషా కాన్క్లేవ్ 2025లో దాదాపు 5-6 రెట్లు ఎక్కువ పెట్టుబడిదారులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఒడిశా ప్రజలను మరియు ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు.

"దేశ అభివృద్ధిలో తూర్పు భారతదేశం గ్రోత్ ఇంజన్ మరియు ఒడిశా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది" అని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. ప్రపంచ వృద్ధిలో భారతదేశం ప్రధాన పాత్ర పోషించినప్పుడు తూర్పు భారతదేశం అందించిన సహకారం గొప్పదని చారిత్రాత్మక డేటా వెల్లడిస్తుందని ఆయన అన్నారు. తూర్పు భారతదేశంలో భారీ పారిశ్రామిక కేంద్రాలు, నౌకాశ్రయాలు, వాణిజ్య కేంద్రాలు ఉన్నాయని, ఇందులో ఒడిశా భాగస్వామ్యం విశేషమని మోదీ పేర్కొన్నారు. "ఆగ్నేయ ఆసియా వాణిజ్యంలో ఒడిశా ఒక ముఖ్యమైన కేంద్రంగా ఉండేది మరియు నౌకాశ్రయాలు భారతదేశానికి ప్రవేశ ద్వారం" అని ప్రధాన మంత్రి అన్నారు. ఒడిశాలో నేటికీ బలి యాత్రను జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఇండోనేషియా అధ్యక్షుడి ఇటీవలి భారత పర్యటనను గుర్తుచేసుకున్న ప్రధాని, ఆయన డిఎన్ఎలో బహుశా ఒడిశాకు సంబంధించిన ఆనవాళ్లు ఉండొచ్చన్న ప్రెసిడెంట్ మాటలను ప్రధాని అన్నారు.

ఆగ్నేయాసియాతో కలిపే వారసత్వాన్ని ఒడిశా జరుపుకుంటుందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఒడిశా ఇప్పుడు 21వ శతాబ్దంలో అద్భుతమైన వారసత్వాన్ని పునరుద్ధరించడం ప్రారంభించిందని ఆయన అన్నారు. సింగపూర్ అధ్యక్షుడు ఇటీవల ఒడిశాను సందర్శించారని, ఒడిశాతో ఉన్న సంబంధాల గురించి సింగపూర్ చాలా ఉత్సాహంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఒడిశాతో వాణిజ్యం మరియు సాంప్రదాయ సంబంధాలను బలోపేతం చేయడానికి ఆసియాన్ దేశాలు కూడా ఆసక్తిని కనబరుస్తున్నాయని ఆయన హైలైట్ చేశారు. స్వాతంత్ర్యానంతరం గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ప్రాంతంలో అనేక అవకాశాలు తెరుచుకుంటున్నాయని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. ఒడిశా అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడు లు పెట్టడానికి ఇదే సరైన సమయమని పేర్కొంటూ, తమ పెట్టుబడి విజయవంతమైన కొత్త శిఖరాలకు దారితీస్తుందని హామీ ఇచ్చిన ఆయన అక్కడ ఉన్న పెట్టుబడిదారులందరికీ పిలుపునిచ్చారు.

"కోట్ల మంది ప్రజల ఆకాంక్షలతో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తోంది" అని మోదీ వ్యాఖ్యానిస్తూ, ఏఐ అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆస్పిరేషన్ ఆఫ్ ఇండియా రెండింటినీ సూచిస్తుందని, ఇది దేశ బలం అని ఉద్ఘాటించారు. ప్రజల అవసరాలు తీరినప్పుడు ఆకాంక్షలు పెరుగుతాయని, గత దశాబ్దంలో కోట్లాది మంది పౌరులకు సాధికారత కల్పించి, దేశానికి మేలు చేశారన్నారు. ఒడిశా ఈ ఆకాంక్షకు ప్రాతినిధ్యం వహిస్తుందని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. కొత్త భారతదేశం ఆశావాదం మరియు వాస్తవికతకు ప్రతీకగా ఒడిశాను అత్యుత్తమంగా అభివర్ణించారు. ఒడిశాకు అనేక అవకాశాలు ఉన్నాయని, దాని ప్రజలు ఎల్లప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారని ఆయన అన్నారు. గుజరాత్లో ఒడిశా ప్రజల నైపుణ్యాలు, కృషి మరియు నిజాయితీని ప్రత్యక్షంగా చూసిన తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్న ప్రధాని, ఒడిశాలో కొత్త అవకాశాలతో, రాష్ట్రం త్వరలో అభివృద్ధిలో అపూర్వమైన శిఖరాలకు చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఒడిశా అభివృద్ధిని వేగవంతం చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ మోహన్ చరణ్ మాంఝీ మరియు ఆయన బృందం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పెట్రోకెమికల్స్, ఓడరేవుల ఆధారిత అభివృద్ధి, ఫిషరీస్, ఐటీ, ఎడ్యుటెక్, టెక్స్టైల్స్, టూరిజం, మైనింగ్ మరియు గ్రీన్ ఎనర్జీ వంటి వివిధ పరిశ్రమలలో ఒడిశా భారతదేశపు అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా అవతరిస్తోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచంలోని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా వేగంగా పురోగమిస్తున్నదని నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ యొక్క మైలురాయి ఎంతో దూరంలో లేదని అన్నారు. గత దశాబ్ద కాలంలో తయారీ రంగంలో భారతదేశం యొక్క బలం కూడా స్పష్టంగా కనిపించిందని ఆయన అన్నారు. వినూత్న సేవా రంగం మరియు నాణ్యమైన ఉత్పత్తులు అనే రెండు ప్రధాన స్తంభాలపై భారతదేశ ఆర్థిక వ్యవస్థ విస్తరణ ఆధారపడి ఉందని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. దేశం యొక్క వేగవంతమైన పురోగతి ముడి పదార్థాల ఎగుమతిపై మాత్రమే ఆధారపడదని, అందువల్ల మొత్తం పర్యావరణ వ్యవస్థ కొత్త దృష్టితో రూపాంతరం చెందుతుందని ఆయన నొక్కి చెప్పారు. ఖనిజాల వెలికితీత ధోరణిని భారతదేశం మారుస్తోందని ప్రధాని ప్రస్తావించారునివేదికల ప్రకారం, భారతదేశం మరియు 12 ఇతర దేశాల నుండి రాయబారులు, పెట్టుబడిదారులు మరియు పారిశ్రామికవేత్తలతో సహా 7000 మందికి పైగా ప్రతినిధులు వ్యాపార సదస్సులో పాల్గొన్నారు. మేక్ ఇన్ ఒడిషా 2025 ఈవెంట్ వెబ్సైట్ ద్వారా దాదాపు 7500 మంది పరిశ్రమ ప్రతినిధులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఎస్ఎల్ మిట్టల్, ఓం మంగళం బిర్లా, అనిల్ అగర్వాల్, హితేష్ జోషి, టీవీ నరేంద్రన్, కరణ్ అదానీ, నవీన్ జిందాల్, ఐక్లాన్ జిందాల్ వంటి పరిశ్రమ దిగ్గజాలు కూడా శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 100కి పైగా పెట్టుబడిదారుల ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాల అంచనా.

ఈసారి ఉత్కర్ష్ ఒడిశా కాంక్లేవ్లో ఐటి, పునరుత్పాదక ఇంధనం, టెక్స్టైల్స్, కెమికల్స్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్తో సహా ఐదు రంగాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. అదేవిధంగా, ఆస్ట్రేలియా, మలేషియా, జపాన్, జర్మనీ, పోలాండ్, క్యూబా వంటి 12 దేశాలను 'కంట్రీస్ ఆఫ్ ఫోకస్'గా ఆహ్వానించారు.

ప్రధాని మోదీతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జుయల్ ఓరమ్ కూడా పాల్గొన్న ఈ కార్యక్రమంల రెండు రోజుల పాటు వివిధ రంగాలకు సంబంధించి 15 ప్రత్యేక సెషన్లు, మొదటి రోజు ఐదు సెషన్లు, రెండో రోజు 10 సెషన్లు జరుగుతాయి. ఈవెంట్ ఎజెండాలో ప్లీనరీ సెషన్లు ఉన్నాయి – 'స్కిల్లింగ్ ఫర్ విక్షిత్ ఒడిషా 2036 మరియు విక్షిత్ భారత్ 2047' మరియు 'స్కిల్డ్ ఇన్ ఒడిషా: లోకల్ టు గ్లోబల్', 16 సెక్టోరల్ సెషన్లు మరియు స్థిరమైన పారిశ్రామిక వృద్ధిపై సంభాషణల కోసం నాలుగు రౌండ్టేబుల్ సమావేశాలు. కాన్క్లేవ్ కేవలం పరిశ్రమ అవకాశాలకు సంబంధించినది కాదు. స్టార్టప్ ఒడిషా, స్కిల్ ఇన్ ఒడిషా, మరియు సుభద్ర యోజన వంటి కార్యక్రమాల ద్వారా సాధికారతపై కూడా నిపుణులు చర్చలు జరుపుతారు. మొత్తంమీద, కాన్క్లేవ్లో వ్యూహాత్మక సెషన్లు, సెక్టార్-నిర్దిష్ట చర్చలు, దేశం-ఫోకస్ సెషన్లు మరియు ఒకరిపై ఒకరు వ్యాపార సమావేశాలు కూడా ఉంటాయి. సాంస్కృతిక శాఖ తరపున, ప్రముఖ ఒడిస్సీ నృత్యకారిణి మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత అరుణా మోహంతి ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శనను ప్రదర్శిస్తారు.







# సిఐడికి సుప్రీం నో

- సుప్రీం కోర్టు లో చంద్రబాబు కు భారీ ఊరట..
- ఇదొక పనికి మాలిన పిటిషన్ అని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు
- న్యాయ వాది మణీంద్ర సింగ్ పై జస్టిస్ తీవ్ర ఆగ్రహం
- ఇలాంటి చెత్త కేసు సీనియర్లు హాజరవుతారా? అని నిలదీత
- సిబిఐ కి కేసులు అప్పగించాల న్న పిటీష న్లు తిరస్కరణ




న్యూఢిల్లీః ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు లో భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన సీఐడీ కేసులను వెంటనే సీబీఐ కి బదిలీ చేయాలని దాఖలైన పిటిషన్లను కొట్టి వేసింది. విచారణ సందర్భంగా పిటిషనర్ బాలయ్య తరపు న్యాయవాది మణీంద్ర సింగ్ పై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదొక పనికిమాలిన పిటిషన్ అని, దీనిపై మరొక్క మాట మాట్లాడినా.. భారీ జరిమానా విధిస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో మీ లాంటి సీనియర్లు హాజరు అవుతారని అసలు ఊహించలేదని, కేసును వాదించడానికి ఎలా కోర్టుకు వచ్చారని మణీంద్ర సింగ్ పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.కాగా, వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ , అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు సహా మొత్తం సీఐడీ ఏడు కేసులను నమోదు చేసింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. సీఎంగా ఉన్న చంద్రబాబు కేసులను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ఆయనపై నమోదైన కేసుల్లో సీఐడీకి బదులుగా సీబీఐకి బదిలీ చేయాలని న్యాయవాది బాలయ్య సుప్రీం కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. బాలయ్య తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ మణీంద్ర సింగ్ వాదనలకు దిగగా.. అత్యున్నత న్యాయస్థానం పిటిషన్ను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది.

# అమెరికన్లకు ఆదాయపు పన్ను రద్దు

## గత ఎన్నికల హామీ అమలు దిశ గా ట్రంప్ సంకేతాలు..!

## భారత్, చైనాల పై దిగుమతి సుంకాలు విధిస్తామని ఇప్పటికే ప్రకటన



వాషింగ్టన్ : అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా సోమవారం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకే ఈ దిశగా అడుగులు వేస్తు న్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులు చేసే వ్యవస్థ పనరుద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్కమ్ ట్యాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలోఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను వాడుకోవాలన్నది ప్రణాళికగా చెబుతున్నారు. "అమెరికన్లను ధనవంతులు, మరింత శక్తిమంతులుగా చేసే వ్యవస్థలోకి మనంవెళుతున్నాం. ఇతర దేశాలను సుసంపన్నం చేసేం దుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశాలపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను" అని రిపబ్లికన్ సభ్యుల సమావేశంలో వ్యాఖ్యానించారు. అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు. నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం లభించేదన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు. అమెరికా ఉద్యోగులు, కుటుంబాలను రక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భారత్, చైనా, బ్రెజిల్పై అత్యధిక పన్నులు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. "బయట దేశాలు ఏం చేస్తున్నాయో చూడండి. చైనా భారీగా పన్నులు వసూలు చేస్తుంది. ఇక భారత్, బ్రెజిల్, ఇతర దేశాలు కూడా ఆ పద్ధతినే అనుసరిస్తున్నాయి. మనం అలా జరగనీయకూడదు. అమెరికా ప్రయోజనాలు అన్నింటికంటే ముందుండాలి" అని పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్ గత డిసెంబర్లోనే బ్రిక్స్ దేశాలు ప్రత్యేక కరెన్సీ తీసుకొస్తే 100శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. డాలర్ వినియోగం నిలిపేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# ఆప్‌కి మద్దతుగా అఖిలేష్ ఎన్నికల ప్రచారం



న్యూఢిల్లీ : మరికొద్ది రోజుల్లో న్యూఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ఉధృతం చేశాయి. అయితే అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు మద్దతుగా సమాజ వాదీ పార్టీ అధినేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్తోపాటు ఆ పార్టీ ఎంపీలు ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. జనవరి 30వ తేదీన తాను రితాలలో రోడ్ షో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్ షోలో ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ పాల్గొంటారని చెప్పారు. అలాగే ఆ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు.. ఈ ఎన్నికల్లో ఆప్కి మద్దతుగా ప్రచారం చేస్తారని వివరించారు. మరోవైపు ఆమ్ ఆద్మీ, సమాజ వాదీ, కాంగ్రెస్లు ఇండియా కూటమిలో భాగస్వామి పార్టీలుగా ఉన్నాయి. కానీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా ఎస్పీ నేతలు ఆప్కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రముఖ నటుడు శతృఘ్న సిన్హా ప్రచారం చేయనున్నారు. ఫిబ్రవరి 1, 2వతేదీల్లో ఆప్ అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ సిన్హా ప్రచారం నిర్వహించనున్నారు

# ఫిబ్రవరిలో అమెరికా కు ప్రధాని మోడీ

- వైట్ హౌజ్‌లో సమావేశ మవుతామన్న ట్రంప్
- స్నేహ సంబంధా లు, ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగు కు ఆస్కారం

వాషింగ్టన్ : ప్రధాని నరేంద్రమోడీ సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో ఫోన్లో మాట్లాడారు. ఇరువురు నేతల రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు, ద్వైపాక్షిక సంబంధాల గురించి మాట్లాడారు. ప్రపంచ రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. ఇదిలా ఉంటే, ప్రధాని మోడీ ఫిబ్రవరిలో తనతో వైట్హౌజులో సమావేశమయ్యే అవకాశం ఉందని ట్రంప్ చెప్పారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్కి తిరిగి వెళ్తున్న సందర్భంతో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. 'నేను అతడితో(మోడీ)తో చాలా సేపు మాట్లాడాను. ఆయన వచ్చే నెలలో, బహూశా ఫిబ్రవరిలో అమెరికా సందర్శించనున్నారు. భారతదేశంతో మాకు మంచి సంబంధం ఉంది" అని ట్రంప్ చెప్పారు. ట్రంప్ మొదటి పదవీకాలంలో చివరి పర్యటన భారత్లోనే జరిగింది. ట్రంప్, మోడీకి వ్యక్తిగత స్నేహం ఉంది. ఇద్దరూ ఇద్దరూ సెప్టెంబర్ 2019లో హ్యూస్టన్లో మరియు ఫిబ్రవరి 2020లో అహ్మదాబాద్లో జరిగిన రెండు వేర్వేరు ర్యాలీలలో వేలాది మందిని ఉద్దేశించి ప్రసం గించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన తర్వాత ట్రంప్తో మాట్లాడిన ముగ్గురు ప్రపంచ అగ్రశ్రేణి నాయకుల్లో ప్రధాని మోడీ ఒకరు.కాగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత భారత ప్రధాని మోదీ తొలిసారి ఫోన్లో మాట్లాడారు. అమెరికా ఎన్నికలు ముగిసి దాదాపు మూడు నెలల కావాస్తుంది. అధ్యక్షుడిగా పదవీ బాధ్యతల్ని ఈ నెల 20న తీసుకు న్నారు. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య అధికారుల స్థాయిలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. కానీ.. నేరుగా ఇరు దేశాల కీలక అధినాయకులు ఇప్పటి వరకు సంభాషించుకోలేదు. గణతంత్ర వేడుకల ముగిసిన తర్వాత ఫోన్ చేసిన మోదీ.. ట్రంప్ నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనేక విషయాలపై ఇరుదేశాల అధినేతలు చర్చించినట్లు తెలిపారు.



ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి అక్కడి అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేయడంలో బిజీగా గడుపుతున్నారు. వరుస ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ హడావిడిగా ఉన్నారు. ఇక భారత ప్రధాని సైతం దిల్లీ ఎన్నికల సహా గణతంత్ర దినోత్సవ వేడుకల హడావిడిలో ఉన్నారు. అందుకే.. ఇరు నాయకులు మధ్య కాస్త మాటలు ఆలస్యం అయినట్లు ఉందని అంటున్నారు

రానున్న రోజుల్లో అమెరికా – భారత్ మధ్య మరింత బలమైన పునాదులు వేసేందుకు ఇద్దరు నేతలు కృషి చేస్తారంటూ విదేశాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆసియాలో భారత్ బలమైన భాగస్వామి కావడం, పసిఫిక్ సముద్రంలో చైనా ఆగడాలను అడ్డుకునేందుకు భారత్ సహకారం అవసరమైన నేపథ్యంలో.. ట్రంప్ విధానాలు భారత్ కు అనుకూలంగానే ఉంటాయని అంటున్నారు.

# ఎన్నికల వేళ ఢిల్లీ సీఎం అతీషికి ఉపశమనం

## పరువునష్టం కేసు కొట్టివేత



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల వేళ 'ఆప్' సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి కి ఉపశమనం లభించింది. అతిషిపై బీజేపీ నేత ప్రవీణ్ శంకర్ కపూర్ వేసిన పరువునష్టం పిటిషన్ను ఢిల్లీ కోర్టు మంగళవారంనాడు కొట్టివేసింది. అతిషి చేసిన వ్యాఖ్యలు ప్రత్యర్థి పార్టీని ఉద్దేశించి చేసినవే కానీ, నిర్దిష్ట వ్యక్తులను ఉద్దేశించి చేసినవి కావని కోర్టు పేర్కొంటూ పిటిషన్ను రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది.గత ఏడాది ఏప్రిల్లో అరవింద్ కేజ్రీవాల్ మంత్రివర్గంలో ఉన్న అతిషి బీజేపీపై ఆరోపణలు చేశారు. తనను, ఇతర ఆప్ నేతలను బీజేపీకి చెందిన కొందరు సంప్రదించి నట్టు తెలిపారు. తమ పార్టీలోకి చేరాలని, లేదంటే నెలలోగా ఈడీ అరెస్టును ఎదుర్కోవ లసి వస్తుందని వారు చెప్పినట్టు అతిషి ఆరోపించారు. దీనిపై ప్రవీణ్ శంకర్ కపూర్ కేసు వేశారు. బీజేపీపై అతిషి, ఆప్ నేతలు తప్పుడు ఆరోపణలు చేశారని, తమ ఆరోపణలకు తగిన సాక్ష్యాలు చూపించలేదని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మహారాష్ట్రను భయపెడుతున్న గ్విలియన్-బారే సింద్రోమ్



న్యూఢిల్లీ : దేశం ఈ రోజుల్లో అనేక తీవ్రమైన, అంటు వ్యాధుల బారిన పడుతుంది. మొదట హెచ్ఎంపివి , తరువాత హెచ్5ఎన్1 (బర్డ్ ఫ్లూ) ఇన్ఫెక్షన్ ఆరోగ్య నిపుణులను ఆందోళనకు గురి చేశాయి. ఇప్పుడు మహారాష్ట్రలోని అనేక నగరాల్లో పెరుగుతున్న గిలియన్ బారే సింద్రోమ్ కేసులు ప్రజలను భయపెడుతున్నాయి. మహారాష్ట్ర ఇప్పటికే బర్డ్ ఫ్లూ ఇన్ఫెక్షన్తో ఇబ్బంది పడింది. అదే సమయంలో జిబిఎస్ ప్రవేశం ఆరోగ్య రంగంపై మరింత ఎక్కువ ఒత్తిడిని పెంచింది.

గిలియన్ బారే సింద్రోమ్కు సంబంధించి ఇటీవల వస్తున్న సమాచారం ప్రకారం, పూణేలో ఒక రోగి మరణించాడు. మహారాష్ట్రలో ఈ వ్యాధి కారణంగా మొదటి అనుమానాస్పద మృతి ఇదే. పూణేలో 100 కంటే ఎక్కువ %+దీూ% కేసులు నమోదయ్యాయి. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వీరిలో 16 మంది వెంటిలేటర్ మీద ఉన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ నిర్వహించిన విశ్లేషణలో 19 మంది రోగులు 9 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు. 10 మంది రోగులు 65-80 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. దీంతో ఈ వ్యాధి చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు వణికిస్తోందని స్పష్టమవుతోంది.

మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో పెరుగుతున్న వ్యాధి దృష్ట్యా, ఆరోగ్య నిపుణులు ప్రజలందరినీ అప్రమత్తం చేశారు. ఇది కొత్త అంటు వ్యాధా? ఈ వ్యాధి ఎలా పెరుగుతోంది? దీనిని నివారించడానికి ఏం చేయాలి? అనే విషయాలు వివరంగా తెలుసుకుందాం.

జూన్ 2021లో, కోవిడ్ రెండవ సారి ప్రబలినప్పుడు కూడా ఈ వ్యాధి చర్చలో ఉంది. అనేక దేశాలలో గిలియన్ బారే సింద్రోమ్ కేసుల గురించిన చర్చ కూడా తీవ్రమైంది. ఆక్స్ఫర్డ్-ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్టా కొంతమందిలో గులియన్-బార్రే సింద్రోమ్ సమస్య కనిపిస్తోందని శాస్త్రవేత్తలు ఒక అధ్యయనంలో నివేదించారు . అయితే, తరువాత కొన్ని ఇతర అధ్యయనాలలో టీకా ఈ దుష్ప్రభావం తిరస్కరించారు. ఇక ఈ గ్విలియన్-బారే సింద్రోమ్ అనేది మీ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ నరాలపై దాడి చేస్తుంది. దీని కారణంగా, రోగులు బలహీనత, తిమ్మిరి లేదా పక్షవాతం వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు. ఆరోగ్య నిపుణులు GBSని తక్షణ చికిత్స అవసరమయ్యే వైద్య అత్యవసర పరిస్థితిగా చూస్తారు. చికిత్స తీసుకోకపోతే, మరణం సంభవించే ప్రమాదం ఉందట.

క్లీవ్ల్యాండ్ క్లినిక్ నివేదికను పరిశీలిస్తే, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు లక్ష మంది ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అయినప్పటికీ ఈ సమస్య ఎందుకు సంభవిస్తుందో ఖచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. వ్యాధికి సకాలంలో చికిత్స అందిస్తే సులువుగా నయమవుతుంది. ఈ వ్యాధి మీ పరిధీయ నరాలపై దాడి చేస్తుంది. ఈ నరాలు శరీరంలో కండరాల కదలిక, నొప్పి సంకేతాలు, ఉష్ణోగ్రత, స్పర్శ అనుభూతులను గ్రహిస్తాయి. ఈ నరాలు దెబ్బతినడం వల్ల, మీరు అనేక సమస్యలను ఎదుర్కోవచ్చు.

చేతులు, కాలి, చీలమండలు లేదా మణికట్టులో పిన్స్, సూదులు గుచ్చుతున్న ఫీలింగ్ వస్తుంటుంది. కాళ్ళలో బలహీనత శరీర పైభాగానికి వ్యాపించవచ్చు. నడవలేక, మెట్లు ఎక్కలేని పరిస్థితి. మాట్లాడటం, నమలడం లేదా మింగడం కష్టం అవుతుంది. మూత్రవిసర్జనపై నియంత్రణ కోల్పోవడం లేదా హృదయ స్పందన రేటు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**ఈ వ్యాధి ఎందుకు వస్తుంది?**

గ్విలియన్-బారే సింద్రోమ్ఎందుకు సంభవిస్తుందో ఖచ్చితమైన కారణం తెలియదు. ఇటీవలి శస్త్రచికిత్స లేదా టీకా తర్వాత కూడా కొంతమందిలో ఈ కేసులు కనిపిస్తున్నాయి. గ్విలియన్-బారే సింద్రోమ్ లో, మీ రోగనిరోధక వ్యవస్థ నరాలపై దాడి చేయడం ప్రారంభిస్తుంది. దీని కారణంగా సిరల రక్షణ కవచం దెబ్బతింటుంది. ఈ నష్టం మీ మెదడుకు సంకేతాలను పంపడం నరాలకు కష్టతరం చేస్తుంది. ఇది అనేక సమస్యలకు దారితీస్తుంది.

కొన్ని రకాల బ్యాక్టీరియా లేదా వైరస్లు కూడా ఈ సమస్యను ప్రేరేపిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సమస్య క్యాంపిలోబాక్టర్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఇది తరచుగా ఉడకని మాంసంలో కనిపిస్తుంది. ఇన్ఫ్లుఎంజా వైరస్, సైటోమెగలోవైరస్, జికా వైరస్, హెపటైటిస్ ఏ. బి. సి,ఈ వంటి ఇన్ఫెక్షన్లు కూడా గ్విలియన్-బారే సింద్రోమ్ను ప్రేరేపిస్తాయి. గ్విలియన్-బారే సింద్రోమ్కు ఎటువంటి నివారణ లేదు, కానీ సహాయక చికిత్సలు రికవరీని వేగవంతం చేస్తాయి. లక్షణాలను తగ్గించవచ్చు. ఇది ప్లాస్మా థెరపీ, ఇమ్యునోగ్లోబిన్ థెరపీ సహాయంతో చికిత్స అందిస్తారు. ఈ వ్యాధిని నివారించే మార్గం ఏదీ లేదని, అయితే మంచి పరిశుభ్రత పాటించడం ద్వారా ఇలాంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. మీ చేతుల పరిశుభ్రతను జాగ్రత్తగా చూసుకోండి.

# పాత పన్ను విధానానికి మంగళం

## బడ్జెట్లో బిగ్ బాంబ్ పేల్చబోతున్న నిర్మలా సీతారాం

## ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్

## ఈసారి పన్ను మినహాయింపుల ద్వారా వేతన జీవులకు ఊరట


న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మధ్యతరగతి వర్గం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్పై ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈసారి పన్ను మినహాయింపుల ద్వారా వేతన జీవులకు ఊరట కల్పించొచ్చనే అంచనాలు పెరుగుతున్నాయి. అయితే, అదే సమయంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేసే అవకాశముందని కొన్ని వార్తలు వెలువడుతున్నాయి.

**పాత-కొత్త పన్ను విధానాల ప్రస్తుత పరిస్థితి**

ప్రస్తుతం ఆదాయపు పన్నుకు సంబంధించి రెండు విధానాలు %-% పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం అమల్లో ఉన్నాయి. 2020 బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని ప్రవేశపెట్టింది. కొత్త విధానం ప్రవేశపెట్టినప్పటి నుంచి పాత విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పన్ను శ్లాబులు, ప్రాథమిక మినహాయింపు పరిమితి పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పెంపు వంటి అన్ని మార్పులూ కొత్త పన్ను విధానంలోనే చేపట్టారు.

**పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారా?**

ఇప్పటివరకు ప్రభుత్వ వైఖరి చూస్తే, కొత్త పన్ను విధానాన్ని ప్రోత్సహించడానికే దృష్టి సారించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో 2025 బడ్జెట్లో పాత పన్ను విధానానికి ముగింపు పలుకుతామన్న సంకేతాలు ఇచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ ఊహాగానాలు ఎంతవరకు నిజమవుతాయో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



**నిపుణుల భిన్నాభిప్రాయాలు**

పాత పన్ను విధానం తొలగింపు అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్లు, పన్ను నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త పన్ను విధానం లెక్కించడానికి సులభమైనదని, దాదాపు 70% మంది టాక్స్ ఫైలర్లు దీన్ని ఎంచుకున్నారని ఒక వర్గం పేర్కొంటోంది. అయితే, పాత పన్ను విధానం రద్దు చేస్తే రియల్ ఎస్టేట్, పన్ను ఆదా పథకాలు ప్రభావితమవుతాయని మరికొందరు చెబుతున్నారు. మొత్తానికి, కేంద్ర ప్రభుత్వం పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తుందా? లేక దానిని క్రమంగా తుదికి చేర్చే ప్రక్రియ మొదలుపెడుతుందా? అన్నది ఫిబ్రవరి 1 బడ్జెట్లోనే తెలుస్తుంది.




# మహా కుంభమేళాలో సనాతన బోర్డు

■ మన మతానికి స్వేచ్ఛ లేదు.. ■ ఆలయాలను ప్రభుత్వం నియంత్రిస్తుంది ■ సంప్రదాయ గురుకులాలు మూతపడ్డాయి ■ వేదాభ్యాసం చేసే వాళ్లు లేకుండా పోతున్నారు ■ గోమాతలు వీధుల్లో తిరుగుతున్నాయి ■ ఆలయాల నుంచి వచ్చే డబ్బులు ఎక్కడో ఖర్చు చేస్తున్నారు ■ మతపరమైన స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి ■ ఊపందుకుంటున్న సనాతన ధర్మ బోర్డు

**మహాకుంభమేళాలో కీలక చర్చ. సనాతన బోర్డు ఉండాల్సిందే అని స్వామీజీలందరూ ముక్తకంఠంతో కోరుకున్న సందర్భంగా కీలకంగా మారింది. ఎలాగూ కుంభమేళాలో సాధు సంతులు అన్ని అఖాడాలు వస్తుండడంతో ఇదే వేదికగా చర్చ కరెక్ట్ అనుకున్నారా.. యాదృఛ్ఛికంగా ఐడియా వచ్చిందా? కారణమేమైనా గానీ.. సనాతన ధర్మ బోర్డ్ ఉండాల్సిందే అని గట్టిగానే డిసైడ్ అవడం కీలకంగా మారింది. అన్ని మతాలకు బోర్డులు ఉంటే హిందువులకు ఎందుకు లేదు? కొత్తగా పెట్టాలనుకున్న సనాతన ధర్మ బోర్డ్ మెయిన్ మోటో ఏంటి? హిందువుల్లో ఐక్యతకు ఉపయోగపడుతుందా?**

సనాతన ధర్మం అంటేనే ఇదో పెద్ద సబ్జెక్ట్ అన్నట్లుగా మారిపోయింది. ఎవరికి వారే అర్థాలు ఇచ్చుకోవడం కూడా జరిగాయి. చర్చలు జరిగాయి. వాదోపవాదాలూ నడిచాయి. అన్ని మతాలకు బోర్డులు ఉన్నాయి. హిందువులకు ఎందుకు ఉండొద్దు.. హిందూ ఆలయాల నుంచి వచ్చే డబ్బుల్ని ఎక్కడో ఖర్చు పెట్టడం ఎందుకు.. మతపరంగా ఇక్కడ చేయాల్సిన పనులు చాలానే ఉన్నాయి కదా అన్నది సాధు సంతుల డిమాండ్లు.

**హిందువులకు ప్రత్యేక బోర్డు ఎందుకు ఉండొద్దు? :** చెప్పాలంటే వక్ఫ్ బోర్డ్ మాదిరి హిందువులకూ ఓ బోర్డ్ ఉండాలన్నది వాదన. అయితే ఇది రాజ్యాంగపరంగా చట్టసభల్లో చర్చించి తీసుకోవాల్సిన నిర్ణయం. అయితే సాధువుల కూటములు స్వయంగా తమకు తామే ఈ చర్చను తెరపైకి తెచ్చి కుంభమేళాలో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా అడుగులు వేశారు.

**మహంత్ రవీంద్రపురి సారథ్యం.. :** సనాతన ధర్మ బోర్డ్ అన్న సబ్జెక్ట్ ను ప్రముఖ ప్రవచనకర్త, ఆధ్యాత్మిక వేత్త దేవకినందన్ ఠాకూర్ తెరపైకి తెచ్చారు. అఖిల భారతీయ అఖాడా పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్రపురి కూడా ఈ వ్యవహారంపై కీలకంగా ఫోకస్ పెట్టారు. అఖాడాలతో మీటింగ్ లు పెట్టారు. ఈ బోర్డ్ వస్తే తక్షణం ఏమేం పనులు చేయాలి.. సంప్రదాయాలను ఎలా ఫాలో కావాలి.. ఏం చేయకూడదు.. ఇవన్నీ ఫిక్స్ చేశారు. మహాకుంభ్ నగర్లోని సెక్టార్ 17లో నిర్వహించిన ధర్మ సభను మతస్వేచ్ఛా దినోత్సవంగా జరుపుకొంటామన్నారు. సనాతన్ బోర్డు రాజ్యాంగ ముసాయిదాను ప్రకటించారు. ఈ ధర్మసభకు అన్ని అఖాడాల ప్రతినిధులు, నలుగురు శంకరాచార్యుల ప్రతినిధులు హాజరయ్యారు. ఇది సాధు సంతులు కోరుకుంటున్నదే కాదు.. సినీ రాజకీయ ఆధ్యాత్మిక సామాన్య ప్రజలు కూడా చాలా మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారు.

ఒకటి.. మతపరమైన స్థలాల పరిరక్షణలో భాగంగా పురాతన దేవాలయాలు అలాగే తీర్థయాత్రల రక్షణ, ప్రచారం చేయడం

రెండోది.. ఆధ్యాత్మిక విద్య అంటే సనాతన ధర్మానికి సంబంధించిన గ్రంథాలు, సంప్రదాయాలను బోధించడానికి సంస్థలను స్థాపించడం, విశ్వవ్యాప్తం చేయడం.

మూడోది యువతను ఏకం చేయడం.. ఇందులో భాగంగా యూత్ ను మతం అలాగే సంస్కృతితో లింక్ చేయడానికి ఆధునిక మాధ్యమాలను వాడడం.

నాలుగోది కీలకమైన సామాజిక సామరస్యం. అంటే హిందూ మతంలోని వివిధ శాఖలు అలాగే సంప్రదాయాలను ఏకం చేయడం. ఈ విషయంలో చాలా భిన్నమైన అభిప్రాయాలు, వాదాలు, కట్టుబాట్లు, సంప్రదాయాలు ఉంటాయి. మరి అంతా ఒక్కతాటిపైకి వచ్చేందుకు పీఠాలు, మఠాలు ఒప్పుకుంటాయా లేదా అన్నది కీలకంగా మారే విషయం.

%–% ఇక ఐదవది గ్లోబల్ ఐడెంటిటీ అంటే సనాతన ధర్మ సూత్రాలను అంతర్జాతీయంగా వ్యాప్తి చేయడం టార్గెట్ గా పెట్టుకున్నారు.

కాబట్టి ఈ సనాతన బోర్డ్ ద్వారా మత మార్పిడులను అరికట్టడం, దేవాలయాల ఆస్తులను పరిరక్షించడం, ధార్మిక సంస్థలను సక్రమంగా వినియోగించుకోవడం లక్ష్యంగా అడుగులు వేద్దామనుకుంటున్నారు. మరి ఈ ప్రయత్నం ముందుకెళ్తుందా? ప్రభుత్వం ఒప్పుకుంటుందా? రాజ్యాంగ బద్ధంగా బోర్డు ఏర్పాటు సాధ్యమేనా? దేశం నలు దిక్కుల్లో ఉన్న పీఠాలు, మఠాలు ఒప్పుకుంటాయా?

**భిన్న శాఖలు, సైద్ధాంతిక గందరగోళం :** సనాతన ధర్మ బోర్డ్ గురించి ఇప్పుడే కాదు.. గతంలోనూ చాలా ప్రయత్నాలు జరిగాయి. కానీ అవేవీ వర్కవుట్ కాలేకపోయాయి. ఎందుకంటే భిన్న శాఖలు, సైద్ధాంతిక గందరగోళం, అనేక సంప్రదాయాలు, ఎవరికి తోచిన సిద్ధాంతాలు ఇన్ని వ్యవస్థల మధ్య దేశధర్మాల్ని ఉద్ధరించే వారెవరు అన్న ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో ఆదిశంకరాచార్యులవారు అవతరించి ఈ సమస్యకు పరిష్కారం చూపారు. ఈ దేశంలో సనాతన వైదిక ధర్మం ఇప్పటికీ నిలిచి ఉందంటే అది ఆదిశంకరుల పుణ్యమే అంటారు ఆధ్యాత్మిక వేత్తలు. తత్వం, మతం విషయంలో ఎవరికి తోచినట్లు వాళ్లు సిద్ధాంతాలు లేవదీస్తున్న పరిస్థితిలో శంకరాచార్యులు అవతరించారు. ఆయన వేసిన ప్రతి అడుగూ ఒక పీఠమైంది. పలికిన ప్రతి పలుకూ స్తోత్రమైంది. చేసిన ప్రతి ప్రతిపాదనా శాసనమైంది.

**అన్ని మతాలు, పీఠాలు, శాఖలు ఒక్కతాటిపైకి వస్తాయా? :** ధర్మానికీ, ధర్మానికీ మధ్య వైరం.. మతంలో ఉన్న శాఖల మధ్య దూరం.. పెరిగిన సందర్భంలో కథ మార్చేశారు. తాను స్థాపించిన వైదిక మార్గాన్ని కంటికి రెప్పలా కాపాడటానికి నాలుగు పీఠాలను స్థాపించారు జగద్గురువు. తూర్పున పూరి, దక్షిణంలో శృంగగిరి, పశ్చిమాన ద్వారక, ఉత్తరంలో బదరి క్షేత్రంలో పీఠాలను నెలకొల్పారు. తన ప్రధాన శిష్యులను ఈ పీఠాలకు అధిపతులుగా నియమించారు. ఈ నాలుగు పీఠాలు సనాతన ధర్మానికి నాలుగు దిక్కుల రక్షణ కవచాలై నిలబడ్డాయి. మరి ఇప్పుడు సనాతన బోర్డు ఏర్పాటుతో మ్యాటర్ మారుతుందా? బోర్డు డిమాండ్ చేసినంత ఈజీగా.. అన్ని మతాలు, పీఠాలు, శాఖలు ఒక్కతాటిపైకి వస్తాయా అన్న క్వశ్చన్ వస్తోంది. బోర్డు చెప్పింది అందరూ వింటారా?

**సనాతన్ ధర్మ రక్షా బోర్డు ఏర్పాటుపై గతంలో పిల్ :** సనాతన బోర్డు ఏర్పాటయ్యే వరకు మా పోరాటం కొనసాగుతుందని, వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు, సనాతన బోర్డు ఎందుకు కాదు? అన్న ప్రశ్నల నుంచి ఉద్యమమైతే ఊపందుకుంది. గతంలో సనాతన్ ధర్మ రక్షా బోర్డు ఏర్పాటును కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చిన సందర్భం ఉంది. అలాంటి బోర్డు ఏర్పాటు చేయాల్సిందిగా తాము అధికారులను ఆదేశించలేమని, ఇది విధాన పరమైన నిర్ణయం కావడంతో కోర్టుకు రావడానికి బదులు ప్రభుత్వం దగ్గరకు వెళ్లాలని గతేడాది నవంబర్ లో ఢిల్లీ హైకోర్టు సూచించింది.

**ప్రభుత్వం దగ్గరికి వెళ్లాలని పిటిషనర్ కు సూచన :** పిటిషనర్ తరఫు న్యాయవాది ఇతర మతాల్లో వారికి సంబంధించిన బోర్డులు ఉన్నాయని, ఇతర మతాలను అనుసరించే వారి నుంచి రక్షణ కోసం బోర్డు అవసరం ఉందని నాడు వాదనలు వినిపించారు. తమ రిప్రజెంటేషన్పై కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాలేదని కోర్టుకు వచ్చామన్నారు. అయితే పిటిషనర్ కోరినట్టు తాము ఆదేశాలివ్వలేని కోర్టు అప్పట్లోనే క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్కు స్వేచ్ఛ ఇస్తూ రిట్ పిటిషన్ను క్లోజ్ చేస్తున్నట్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

**రాజకీయంగానూ సనాతన ధర్మం చుట్టూ ప్రకంపనలు :** రాజకీయంగానూ సనాతన ధర్మ విషయం ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది. గతేడాది తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ సనాతనంపై చేసిన కామెంట్లు వివాదంగా మారాయి. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోలుస్తూ, దానిని తుడిచేయాలన్నారు. అయితే వీటికి పరోక్షంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతి వారాహి డిక్లరేషన్ సభలో కీ కామెంట్స్ చేశారు. సనాతనాన్ని ఎవరూ తుడిచేయలేరని, వారే తుడిచిపెట్టుకుపోతారన్నారు.

## సనాతనాన్ని ఎవరూ తుడిచేయలేరన్న పవన్ కల్యాణ్



సనాతన ధర్మాన్ని కాపాడేందుకు సనానత హిందూ ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలంటూ సూచించారు. పవన్ కల్యాణ్ చేసిన ఆ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హిందూ ఆలయాల పవిత్రత కాపాడేందుకు దేశవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఏ రాష్ట్రంలోని ఆలయం అయినప్పటికీ.. దేశవ్యాప్తంగా ఒకటే సనాతన ధర్మం ఉందని, ఈ సారూప్యతను ఒకే వేదిక మీదకు తీసుకురావాలని, అందుకే ఏదైనా బోర్డు గానీ, వేదిక గానీ తీసుకురావాలన్నారు. దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరగాల్సి ఉందన్నారు.

**సనాతన హిందూ ధర్మ బోర్డుపై ఆలోచన చేయాలన్న పవన్ :** ఎవరు తుడిచిపెట్టుకుపోతారో లెట్స్ వెయిట్ అంటూ సీ అని అప్పట్లోనే ఉదయనిధి రిప్లై ఇచ్చారు. సో ఈ టాపిక్ రాజకీయంగా కూడా ప్రకంపనలు సృష్టించింది. మరిప్పుడు సనాతన ధర్మ బోర్డ్ ఏర్పాటు చుట్టూ జరుగుతున్న చర్యలు ఏమేరకు ఫలిస్తాయో చూడాలి.

## మఠాధిపతుల సమావేశం




ఉత్తరప్రదే శ్ మహా కుంభమేళా లో నిర్వహించిన సనాతన ధర్మ సంసద్ కు వివిధ మఠాల మఠాధిపతులు సమావేశమయ్యారు. సనాతన బోర్డు స్థాపనకు పిలుపునిచ్చారు. ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టాన్ని రద్దు చేయాలని జగద్గురు విద్యాభాస్కర్ జీ మహారాజ్ ప్రధాని మోడీ కి విజ్ఞప్తి చేశారు. హిందూ దేవాలయాలను కూల్చి నిర్మించిన మసీదుల రక్షణకు తెచ్చిన చట్టాన్ని నిలిపేయాలని, గతంలో ఎలాంటి చర్చ లేకుండానే ఈ చట్టాన్ని తెచ్చారని ఆయన పేర్కొన్నారు. సనాతన ధర్మసంసద్కు అధ్యక్షత వహించిన నింబార్క పీఠాధీశ్వర శ్యామ్ శరణ్ దేవాచార్య మాట్లాడుతూ సనాతన బోర్డు సనాతన ధర్మాన్ని కాపాడటమే కాక భవిష్యత్ తరాల భద్రతకు భరోసానిస్తుందన్నారు. “తిరుమల లాగా అన్యమతస్తుల ప్రవేశాన్ని అరికట్టి హిందూ విశ్వాసాన్ని కాపాడేందుకు ఈ బోర్డు అవసరం. ఇకనైనా చర్యలు తీసుకోకపోతే.. భారతదేశం హిందువుల చేతులు దాటిపోయే ప్రమాదం ఉంది” అని దేవాచార్య పేర్కొన్నారు. ‘సనాతనుల’ కోసం సంస్థ అవసరాన్ని ఇస్కాన్ నేత గౌరాంగ్ దాస్ జీ మహారాజ్ వివరించారు. “సిఐఐ, ఎఫ్ సిసిఐ వంటి సంస్థలు పరిశ్రమల కోసం, ఐఎంఏ వైద్యం కోసం ఉన్నప్పుడు, సనాతనుల సంరక్షణ కోసం ఎందుకు ఉండకూడదు?” అని ప్రశ్నించారు. శాంతి, భద్రత, న్యాయం కోసం అన్ని ‘సనాతనులు’ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. వక్ఫ్ బోర్డు ద్వారా దేశాన్ని కబ్జా చేసే కుట్ర జరుగుతోందన్న ప్రచారకుడు దేవకీనందన్ ఠాకూర్ ఆరోపించారు. “పాకిస్థాన్ వెళ్లిపోయినవారి భూములు వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉన్నాయి. అక్కడి నుంచి భారతదేశానికి వచ్చిన హిందువుల భూములకు పాకిస్థాన్లో హిందూ బోర్డు ఎందుకు లేదు?” అని ఆయన ప్రశ్నించారు.”తిరుపతి బాలాజీ లాంటి దేవాలయాలు ఏటా రూ. 500 కోట్లు ప్రభుత్వానికి అందిస్తున్నాయి. ఈ నిధులు సనాతన ధర్మ కోసం ఉపయోగించాలి. సనాతన బోర్డు ఏర్పడితే..ప్రతి దేవాలయానికి గోశాల, గురుకులం, ఆసుపత్రి ఉండేలా చేస్తాం,” అని పేర్కొన్నారు.ధర్మసంసద్లో హరిద్వార్కు చెందిన చిన్మయానంద బాపు, మహామండలేశ్వర్ అశుతోష్ నంద్ మహారాజ్, రాఘవాచార్య జీ మహారాజ్, జైన సంత్ వివేక్ ముని జీ మహారాజ్, హనుమాన్ గరిహి మహంత్ రాజు దాస్, అయోధ్యకు చెందిన వల్లభాచార్య జీ మహారాజ్ పాల్గొన్నారు. వీరంతా సనాతన బోర్డు స్థాపనకు మద్దతు ప్రకటించారు.సరిగ్గా ఇలాంటి డిమాండ్ల నుంచే సనాతన ధర్మ బోర్డు నినాదం పుట్టుకొచ్చింది. ఇప్పుడు జరుగుతున్న మహా కుంభమేళాలోనే దీనికి బీజం పడింది. అవును హిందువుల పరిస్థితి బాగా లేదు. ఐక్యత లేదు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు సీరియస్ నెస్ లేదంటూ అన్ని అఖాడాలు అంటే సాధువుల కూటమి ఏకగ్రీవంగా తీర్మానించిన విషయమిది. గత కొన్ని రోజులుగా సనాతన ధర్మ బోర్డ్ ఏర్పాటు చేయాల్సిందేనన్న డిమాండ్ ను కుంభమేళా వేదికగా సాధు సంతులు వినిపిస్తూ వచ్చారు. దాన్ని ఇప్పుడు క్లైమాక్స్ కు తీసుకొచ్చారు. తాజాగా కీలక సమావేశం కూడా నిర్వహించారు. ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడు అన్న నినాదంతో కదిలారు. ఇక మార్పు రావాల్సిందే అని గొంతెత్తారు. హిందువులకు పరమపవిత్రమైన కుంభమేళా ప్రాంగణంలోనే దీనికి పునాది పడాలనుకున్నారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే దిశగా మొదటి అడుగైతే వేశారు.



# బోటు ప్రమాద నిర్లక్ష్యానికి బాధ్యులెవరు ?

● చిలువేరు అజయ్ ఆచూకీ ఎక్కడ? ● కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం వెనుక ఆంతర్యమేమిటి ?
● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ ట్యాంక్బండ్లో యువకుడు మిస్సింగ్ కలకలం రేవుతోందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తెలిపారు . భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్లెస్రోడ్లోని పీవుల్బాజా వద్ద జనవరి 26వ తేదీ ఆదివారం రోజు నిర్వహించిన భారతమాత మహాహారతి వేడుకల్లో జరిగిన అపశృతిలో బీసీ బిడ్డ చిలువేరు అజయ్ ఆచూకీ ఇప్పటివరకూ లభించకపోవడంపై బీసీ రాజ్యాధికార సమితి జాతీయ అధ్యక్షులు దాసు సురేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హుస్సేన్ సాగర్ బోటు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు బాధిత కుటుంబ సభ్యులను ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా పరామర్శించకపోవడం ఆవేదన కలిగిస్తోంది అన్నారు. బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అజయ్ ఆచూకీ కనిపించకపోవడంతో ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని, వెంటనే వారికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. బోటు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు ఆసుపత్రిలో ఉన్నారు కానీ అజయ్ ఆచూకీ మాత్రం ఇప్పటివరకు తెలియకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అజయ్ కు ఈత రాదని హుస్సేన్ సాగర్ లో మునిగిపోయి ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై ఎందుకు నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. భారతమాత మహాహారతి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి లీడర్లు. బోటు ప్రమాదంపై ఇప్పటి వరకూ స్పందించకపోవడం బాధాకరమన్నారు. 24 గంటల్లోలోపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ ఆందోళనలను తీవ్రతరం చేస్తామని దాసు సురేష్ హెచ్చరించారు.

# సీఎం గారు హిందూ ధర్మాన్ని అవమానిస్తారా?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మహ్మద్ గజినీతో పోల్చుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు డాక్టర్లె లిపారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందూ ధార్మికతను అవమానించేలా ఉన్నాయి. రేవంత్ రెడ్డి మాటలు దిగజరారిన రాజకీయాలకు, చౌకబారు మాటలకు నిదర్శనం. మహ్మద్ గజనీ దేశాన్ని దోచుకున్నాడు, హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి మన సాంస్కృతిక వారసత్వాన్ని మట్టిలో కలిపాడు. అలాంటి దోపిడీదారుడితో ప్రధాని నరేంద్ర మోదీ ని పోల్చడం రేవంత్ రెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం తన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని తిరిగి చాటుకుంటోందన్నారు. సోమనాథ్ ఆలయం, కాశీ విశ్వనాథ్ కారిడార్, అయోధ్య రామమందిరం వంటి ఆలయాలను పునర్నిర్మించి హిందువుల మనోభావాలను గౌరవించేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం సాంస్కృతిక పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, హిందూ దేవాలయాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతోంది. మహ్మద్ గజినీ మన దేశంపై దాడి చేసి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయగా, ప్రధాని నరేంద్ర మోదీ ధ్వంసమైన దేవాలయాలను పునరుద్ధరించి, హిందూ దార్మికతను, గౌరవాన్ని పెంచారు. ఇది మకిలి పట్టిన చరిత్రను మార్చే ఉదాహరణ. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రి అనే హోదాను కూడా మర్చిపోయి దిగజారుడు మాటలు మాట్లాడటం సిగ్గుచేటు. దేశాభివృద్ధి కోసం విశ్వమానవతా స్ఫూర్తితో పనిచేస్తున్న ప్రధాని మోదీ గారిని, మహ్మద్ గజినీతో పోల్చడం.. భారతీయ సంస్కృతిని అవమానించడం లాంటిదే.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందూ సంస్కృతిని అవమానించేలా ఉన్నాయి. హిందూ ధార్మికతను, మన సంప్రదాయాలను విమర్శించారు. ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే. గాంధీజీ పిలుపునిచ్చిన స్వదేశీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా విస్మరించింది. విదేశీ కంపెనీలకు ప్రాధాన్యం ఇచ్చింది. బీజేపీ మహాత్మా గాంధీ గారి శాంతి, ఆహింస సిద్ధాంతాలను పాటిస్తూ, దేశాభివృద్ధి కోసం పాటుపడుతోంది. కానీ కాంగ్రెస్ మహాత్మా గాంధీ పేరును రాజకీయం కోసం వాడుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ భావజాలానికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తించింది. ఆహింస సిద్ధాంతానికి విరుద్ధంగా 1975లో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని విధించి, ప్రజల స్వేచ్ఛను తుంగలో తొక్కింది. గాంధీజీ చెప్పిన సర్వోదయ సిద్ధాంతాన్ని విస్మరిస్తూ కుల రాజకీయాలు ప్రోత్సహించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం కాదు, తన స్వంత ప్రయోజనాల కోసం 90 సార్లు రాజ్యాంగాన్ని మార్చింది. ఇందిరాగాంధీ గారు ఒక్కరే 50 సార్లు ప్రత్యర్థి ప్రభుత్వాలను రద్దు చేశారు. 356 ఆర్టికల్ ను దుర్వినియోగపర్చారు. కేంద్రంలో శక్తి కేంద్రీకరణ కోసం రాజ్యాంగంలో మార్పులు చేస్తూ రాష్ట్రాల హక్కులను హరించిన పార్టీ కాంగ్రెస్. గాంధీ అహింస సిద్ధాంతానికి పూర్తి వ్యతిరేకంగా నక్సల్స్ మద్దతుదారులను ప్రోత్సహించడం, తెలంగాణలో మావోయిస్టులకు పరోక్షంగా మద్దతు ఇవ్వడం కాంగ్రెస్ తీరును బహిర్గతం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇండియా ఫస్ట్ అనే భావనను విస్మరించి, ఫ్యామిలీ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగింది. ప్రధాని నరేంద్ర మోదీ గారు స్వచ్ఛ భారత్ అభియాన్ రూపంలో గాంధీ గారి స్వచ్ఛత సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదంతో ప్రజాస్వామ్యాన్ని నమ్ముతూ, సమానత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఖాదీ ఉత్పత్తుల ప్రోత్సాహం ద్వారా గాంధీ స్వదేశీ ఉద్యమానికి మరింత బలం ఇచ్చారు. మహాత్మా గాంధీ ప్రజల కోసం జీవించారు. మోదీ ప్రభుత్వం గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తుంటే.. కాంగ్రెస్ నాయకులు ప్రజల కోసం కాకుండా తమ కుటుంబాల కోసం పనిచేస్తున్నారనీ అన్నారు.

# పౌర సంబంధాలతోనే ఏ సంస్థకైనా గుర్తింపు

● మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
● నిష్ణాతులకు ఎమినెంట్ ప్రొఫెషనలిస్ట్ అవార్డులు అందజేసిన ప్రాంప్ట్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆడిటోరియంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురు లబ్ద ప్రతిష్టులకు పబ్లిక్ రిలేషన్స్ అఫిషియల్స్ అండ్ మేనేజ్మెంట్ ప్రొఫెషనల్స్ టీమ్ (ప్రాంప్ట్) సంస్థ ఆధ్వర్యంలో ఎమినెంట్ ప్రొఫెషనలిస్ట్ అవార్డులను సోమవారం ప్రదానం చేశారు. పౌర సంబంధాలతోనే ఏ సంస్థకైనా గుర్తింపు, గౌరవం లభిస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ప్రాంప్ట్ సంస్థ అధ్యక్షుడు పీ.ఎన్.భాను ప్రకాష్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్ కవల పిల్లల వంటివని ఆయన అన్నారు. ఈ రెండింటిదీ విడదీయలేని బంధమని శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జర్నలిజం 1990 వరకు బాగానే ఉన్నా ప్రస్తుతం జర్నలిజాన్ని ప్రజలు ఆదరించడం లేదన్నారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# అబ్కారీ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## ఎక్సైజ్ శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీని ఆవిష్కరించిన మంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీని నాంపల్లిలోని తెలంగాణ ఎక్సైజ్ భవన్లో.. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. పదోన్నతులు, బదిలీలు ఇతర అంశాలను అధికారులు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి దృష్టికి తెచ్చారు. ఉద్యోగుల సమస్యలు న్యాయ సమ్మతమైనవేనని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. త్వరలోనే అబ్కారీ ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించి, అన్ని అంశాలపై క్షుణంగా చర్చిస్తానని భరోసానిచ్చారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసీజర్ ను తయారు చేసుకోవడం ద్వారా విధుల నిర్వహణలో సమర్థతను పెంచుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని, ప్రణాళికబద్ధంగా పనిచేయాలని, సమయపాలన పాటించాలని సూచించారు. విధుల నిర్వహణతో పాటు కుటుంబ ఆలనపాలన కూడా అంతే ముఖ్యమని, పిల్లల చదువుల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, అబ్కారీ శాఖ కమిషనర్ చేవ్వూరు హరికిరణ్, ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డెరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి, అడిషనల్ కమిషనర్ అజ్రయావు, జాయింట్ కమిషనర్లు ఖురేషి, కేఏబి శాస్త్రీ, సురేష్, బెవరేజెస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్లు అబ్రహం, కాశీనాథ్లతో పాటుటు డిప్యూటి కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ఇతర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# రమేశ్ కోడిచెర్లకు డాక్టరేట్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ చిక్కడపల్లిలో గల త్యాగరాయ గణ సభ హాల్లో మనం పౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కార్యక్రమంలో వివిధ రంగాల కళాకారులను మరియు ముఖ్యంగా సేవాదృక్పథంతో సెవ చేసేటువంటి వారిని గుర్తించి ప్రతిభ పురస్కారం. సేవ పురస్కారం అవార్డులను ప్రశంస పత్రం వారందరూ ఘనంగా సన్మానించారు .

డాక్టర్ చక్రవర్తి గారు ఎన్నో సంవత్సరాల నుంచి కుష్టి వ్యాధిగ్రస్తులకు. వృద్ధులకు. దివ్యాంగులకు. అనాధలకు. బ్లైండ్స్ వారికి మరెన్నో ఆశ్రమాలకు మనస్ఫూర్తిగా సేవ రూపంలో సమాజ సేవ చేస్తున్నటువంటి రమేశ్ కోడిచెర్లను గుర్తించి. మనం ఫౌండేషన్ ద్వారా సౌత్ ఆఫ్రికా యూనివర్సిటీ వారు డాక్టరేట్ను. ఆర్. కృష్ణన్న ఎం పీ.ఎలమంచి వెంకటరమణ గారు సెంటర్ పోలీస్ ఆర్గనైజేషన్. డాక్టర్ కటకం భాస్కర్ గుప్త గారు. శ్రీ హనుమాన్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్. ప్రముఖుల చేతుల మీదుగా రమేశ్ కోడిచెర్ల ఆకుతోటపల్లి డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయడం తో ఎంతో సంతోషంతో డాక్టర్ చక్రవర్తి కి ధన్యవాదాలు తెలిపారు.

# హైడ్రాకు ఫిర్యాదులు..

## ఏపీ మాజీ ఎమ్మెల్యే ఫెన్సింగ్ నేలమట్టం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆక్రమణదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది హైడ్రా. అమీన్పూర్లో అక్రమాలపై మరోసారి పంజా విసిరింది హైడ్రా. పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందడంతో వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది. మరోసారి పంజా విసిరింది. అమీన్ పూర్లో హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలను కూల్చివేశాయి. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన వెంటనే హైడ్రా స్పందిస్తూ వాటిని కూల్చివేసే పనిలో పడుతోంది. ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టేలా చేస్తోంది హైడ్రా. తాజాగా అమీన్ పూర్లో మరోసారి కూల్చివేతలు చేపట్టింది హైడ్రా. అమీన్ పూర్ పద్మావతి లేఅవుట్లో అక్రమంగా వేసిన ఫెన్సింగ్ను మంగళవారం ఉదయం హైడ్రా అధికారులు తొలగించేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ను హైడ్రా కూల్చివేసింది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి చెందిన ప్రహరీ గోడను గతంలో అధికారులు కూల్చివేశారు. అయితే తిరిగి మరోసారి అక్కడ ఫెన్సింగ్ను నిర్మించారు. దీనిపై ఐలాపూర్ రాజగోపాల్ నగర్, బందంకొమ్ము ప్రాంతాల్లో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు మరోసారి ఫెన్సింగ్ను కూల్చివేశారు. అమీన్ పూర్ చెరువు కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అక్రమాలపై వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా అధికారులు విచారణ చేపట్టారు. ఆక్రమణ జరిగినట్లు తేలడంతో కూల్చివేతకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. దీంతో వెంటనే హైడ్రా బుల్డోజర్లు అక్కడకు చేరకుని కూల్చివేతలు జరిపాయి. అమీన్ పూర్ పెద్ద చెరువుకు అనుకుని ఉన్న పద్మావతి నగర్ లేఅవుట్ ఆక్రమణకు గురైంది. 193, 194, 323 సర్వే నెంబర్లో 24 ఎకరాల్లో పద్మావతి లే అవుట్ విస్తరించి ఉంది. రాజకీయ పలుకుబడితో లే అవుట్ను కబ్జా చేసి చుట్టూ ప్రహరీ నిర్మించారు కబ్జా దారులు. ఏపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కబ్జాకు పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారుగా 2006 నుంచి ఈ అంశంపై బాధితులు పోరాడుతున్నారు. ఏళ్లుగా స్థానికంగా ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 294 ప్లాట్స్తో పద్మావతి నగర్ లే అవుట్ ఏర్పాటు చేశారు. గత నాలుగు నెలల క్రితం మొదటగా హైడ్రాను బాధితులు ఆశ్రయించారు. సర్వే చేసి మూడు నెలల క్రితం చుట్టూ నిర్మించిన గోడను హైడ్రా కూల్చివేసింది. అయితే హైడ్రా కూల్చివేతల తరువాత కొద్ది రోజులకే ఐరన్ ఫెన్సింగ్ను కబ్జా దారులు వేశారు. దీనిపై మరోసారి హైడ్రా ప్రజావాణిలో బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. గతంలో కూడా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. అమీన్పూర్లో అక్రమ నిర్మాణాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా.. వాటిని కూల్చివేసింది. వందనపురి కాలనీ సర్వేనెంబర్ 848లో రోడ్డున ఆక్రమించి నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చివేసింది. ఇళ్లు నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించిన హైడ్రా... అక్కడకు చేరుకుని ఇంటిని ప్రొక్లైనర్ల సహాయంతో నేటమట్టం చేసింది. భారీ బందోబస్తు నడుమ హైడ్రా కూల్చివేతలు చేసింది. హైడ్రా కూల్చివేతలపై వందనపురి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలంగా అక్రమ ఇళ్ల నిర్మాణంపై పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని.. చివరకు హైడ్రాకు ఫిర్యాదు చేసిన రోజుల వ్యవధిల్లోనే అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# 26న రైతు భరోసా అని ప్రజలను మోసం చేస్తారా?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనవరి 26నాడు రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారనీ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్ర ఆరోపించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్ర రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలు తిరగబడతారని, ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికి పద్మ అవార్డుల అంశాన్నికాంగ్రెస్ నాయకులు తెరమీదకి తీసుకొచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఫారసు చేసిన పేర్లను కేంద్రం పరిగణలోకి తీసుకోలేదని చెప్తున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వారు మాట్లాడిన మాటలకు వివరణ ఇచ్చారు. పద్మ అవార్డుల అంశంపై నిప్పు పెట్టి అగ్గిరాజేసింది ఎవరు.. కాంగ్రెస్ పార్టీకి ఈ అంశం వెనకాల ఉన్న ఆంతర్యం ఏంటిది..? పద్మ అవార్డును గద్దర్, అందెశ్రీకి, గోరటి వెంకన్న కి ఎందుకివ్వలేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. కేవలం ముగ్గురు దళిత బిడ్డల పేర్లనే తీసుకొని విమర్శలు చేయడం వెనుక రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏంటి..?.మందకృష్ణ మాదిగకి కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇస్తే....ఓర్చుకోలేని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ, మాల సామాజికవర్గాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోంది. ఇదే కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం ఎజెండా. భారతీయ జనతా పార్టీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, ఎస్సీ రిజర్వేషన్లను రద్దు చేస్తారని పార్లమెంటు ఎన్నికల ముందు రాజ్యాంగాన్ని చేతుల పట్టుకొని దేశం అంతా తిరిగిన రాహుల్ గాంధీ గారు అబద్ధపు ప్రచారంతో దళిత బిడ్డలను భయభ్రాంతులకు గురి చేశారు. భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా కూడా రాజ్యాంగానికి, ఎస్సీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందక్రిష్ణ మాదిగ గారికి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మోదీ గారు ఎస్సీ వర్గీకరణ ప్రాసెస్ ను ప్రారంభించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మాటలను వక్రీకరించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. మాది ఫెడరల్ స్ఫూర్తి అని అంటున్న రేవంత్ రెడ్డి గారు....తెలంగాణ రాష్ట్రంలోని నంది అవార్డులకు గద్దర్ అవార్డులు అని పేరు పెట్టారు. ఎవరి అభిప్రాయాలను తీసుకొని ఆ పేరు పెట్టారు. ఫెడరల్ స్ఫూర్తి మందికి ఉండాలి కానీ, మీకు మాత్రం ఉండొద్దు.దళిత కార్డు, బహుజన కార్డు వాడి మమ్మల్ని బెదిరించడానికి చూస్తే... ఎవరూ కూడా భయపడడానికి సిద్ధంగా లేరని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలనీ, రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో పార్టీ కేంద్ర అధిష్టానమే నిర్ణయం తీసుకుంటదన్నారు.

# హుస్సేన్‌సాగర్ ప్రమాదం ఘటన..

## చికిత్స పొందుతూ ఒకరు మృతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హుస్సేన్ సాగర్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు మృతి చెందాడు. మరో యువకుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతోంది. రెండు రోజులుగా రెస్క్యూ సిబ్బంది గాలిస్తున్నారు.

హుస్సేన్సాగర్ అగ్రిప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందారు. రెండు రోజుల క్రితం భారతమాతకు హారతి కార్యక్రమంలో అగ్నిప్రమాదం జరుగగా బోటు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో గణపతి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రికి తరలించారు. అయితే 80 శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతూ గణపతి ఈరోజు (మంగళవారం) మృతిచెందాడు. మృతుడు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అలాగే బోటు ప్రమాదం సమయంలో గల్లంతైన యువకుడు అజయ్ కోసం గాలింపు కొనసాగుతోంది. రెండో రోజు హుస్సేన్సాగర్లో రెస్క్యూ బృందాలు గాలిస్తున్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న భారత మాతకు మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. అదే సమయంలో హుస్సేన్సాగర్లో రెండు బోట్లు ఉంచి బోట్లలో నుంచి టపాసులు పేల్చాలని నిర్వాహకులు ప్లాన్ చేశారు. అయితే టపాసులు పేలుస్తున్న సమయంలో అపశృతి చోటు చేసుకుంది. టపాసులు దిశ మార్చుకుని నిల్వ ఉంచిన టపాసులపై పడటంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో అవి పేలాయి. దీంతో రెండు బోట్లు దగ్ధమయ్యాయి. అదే సమయంలో బోట్లో ఉన్న వారంతా తమ ప్రాణాలను రక్షించుకోడానికి కిందకు దూకారు. అయితే టపాసులు పెద్ద ఎత్తున పేలడంతో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ సమయంలో బోట్లలోనే ఉన్న గణపతి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గణపతి క్రాకర్స్ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. క్రాకర్స్ పేలుస్తున్న సమయంలోనే ప్రమాదం జరగడంతో గణపతికి 80 శాతం వరకు కాలిన గాయాలయ్యాయి. వెంటనే యశోదా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గణపతి మరణించాడు. ఇదే ప్రమాదంలో బోటు ఆపరేట్ చేస్తున్న మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. వారు ప్రస్తుతం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఈ బోటులో అజయ్ అనే యువకుడితో పాటు మరో ఇద్దరు స్నేహితులు ఉన్నారు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో ప్రాణాలను దక్కించుకునేందకు అజయ్తో పాటు ఇద్దరు స్నేహితులు హుస్సేన్ సాగర్లో దూకారు. అయితే ఇద్దరు స్నేహితులు క్షేమంగా బయటకు రాగా.. అజయ్ మాత్రం గల్లంతయ్యాడు. రెండు రోజులుగా అజయ్ కోసం రెస్క్యూ టీం గాలింపు చర్యలు కొనసాగిస్తోంది. అజయ్ కనిపించడం లేదంటూ తల్లిదండ్రులు ఫిర్యాదు చేసే వరకు కూడా అతడు అదృశ్యమైనట్లు ఎవరూ గుర్తించలేదు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు అజయ్ కోసం ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టారు. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు బృందాలు రెస్క్యూ ఆపరేషన్ను కొనసాగించారు. తిరిగి ఈరోజు తెల్లవారుజాము నుంచి రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రాణాలను కాపాడుకునే సమయంలో నీళ్లలో దూకిన వీరంతా లైఫ్ జాకెట్లు ధరించలేదని తెలుస్తోంది. అజయ్ ఆచూకి కనుగోనాలంటూ తల్లిదండ్రులు హుస్సేన్సాగర్ ఒడ్డునే కూర్చుని రోదిస్తున్న తీరు అందరినీ కంటతడిపెట్టిస్తోంది.

# పెండింగ్ ఫీజుల కోసం 30న బీసీ విద్యార్థుల సమర శంఖారావం

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ప్రైవేటు యూనివర్సిటీలో కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 30 వ తేదీన రేవు వేలాదిమంది విద్యార్థులతో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఫీజు బకాయిలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తుంటే, గత ప్రభుత్వం చేసిన బకాయిలని మేమెందుకు ఇవ్వాలంటూ ప్రస్తుత ప్రభుత్వం బుకాయిస్తూ తప్పించుకోవడ భావ్యం కాదన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నందుకే ఆ ప్రభుత్వాన్ని విద్యార్థులు గద్దె దించారని ఈ ప్రభుత్వం కూడా అదే ప్రభుత్వ బాటలో వెళదామంటే అది కాంగ్రెస్ ప్రభుత్వానికే నష్టమనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తూ కాలేజీ విద్యార్థుల ఫీజుబకాయీ లను విడుదల చేయకుండా విద్యార్థుల ఉసురు తీసుకోవడం మంచిది కాదన్నారు. ఈనెల 30 తేదిన ఉదయం 10 గంటల నుండి జరిగే బీసీల శంఖారావం మహాసభకు అఖిలపక్ష పార్టీల నేతలు, సామాజిక ఉద్యమకారులు, విద్యావేత్తలు హాజరవుతారని ఆయన తెలిపారు ఈ సమర శంఖారావం మహాసభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఓబీసీల్లో చైతన్యం రావాలి

● మోడీతోనే ఓబీసీలకు న్యాయం ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ● డాక్టర్ ఎన్ మారేష్ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఏపీ స్టేట్ బీసీ కమిషన్ మెంబర్ ఆధ్వర్యంలో బీసీ సంఘం సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, ఓబీసీల్లో చైతన్యం రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపీ ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్ మారేష్ సభా అధ్యక్షతన మంగళవారం విజయవాడ హోటల్ శ్రీ రామ ఫంక్షన్ హాల్ లో బీసీ కుల సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా 85 పైగా కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ బీసీ బిల్లు సాధించడానికి ఇది సరైన సమయం అని దీనికి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓబీసీ డిమాండ్లు పట్ల చొరవ తీసుకొని కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని కోరారు స్వతంత్రం వచ్చే 75 సంవత్సరాలు దాటుతున్న చట్టసభలలో రిజర్వేషన్ లేనందున బీసీలంతా రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని తెలియజేశారు ప్రపంచ దేశాలలోనే బలమైన నేతగా నరేంద్ర మోడీ ముందుకు దూసుకెళ్తున్నారని బీసీ ప్రధాని నరేంద్ర మోడీ పదవీకాలంలోనే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు రావాలని అందుకు ప్రతి ఒక్కరు గల్లి స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా కులగలను జరిపించాలని బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు టిడిపి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంలో నేడు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారని ముఖ్యమంత్రి తో చర్చించి పార్లమెంట్లో బీసీ బిల్లు సాధనకు కృషి చేస్తానని తెలియజేశారు ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ చాలా న్యాయబద్ధమైన డిమాండ్ అని కేంద్ర క్యాబినెట్లో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ని పవన్ కళ్యాణ్ నేతృత్వంలో బీసీ సంఘాలతో సమావేశమై పార్లమెంట్లో బీసీ బిల్లుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఓబీసీ డిమాండ్లకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి పార్లమెంట్లో బీసీ బిల్లుకు మద్దతు తెలియజేస్తామని తెలియజేశారు త్వరలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో కుల సంఘాలను కలువుకొని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలిసి ఓబిసి డిమాండ్లపై నివేదిక అందజేస్తామని తెలియజేశారు సభాధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుత ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక లోటుతో కొట్టుమిట్టాడుతూ చిగురుటాగులాగా వణికిపోతున్న ఈ సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ కు ఆక్సిజన్ లాంటివారని కేంద్ర ప్రభుత్వంలో బలమైన శక్తిగా ఉన్న కూటమి ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ బిల్లుకు సహకరించాలని చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ గారు చొరవ తీసుకొని పార్లమెంట్లో బీసీ బిల్లు కృషి చేయాలని కోరారు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో కుల సమావేశం కుల సంఘాల సమావేశానికి విచ్చేసిన 85పైగా కుల సంఘాలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుల సంఘాలు తమ తమ కులాల్లో ఎదురవుతున్నటువంటి సమస్యలపై మాట్లాడారు. ఓబీసీలకు న్యాయం నరేంద్ర మోడీ తోనే సాధ్యమని కుల సంఘాల నాయకులు అందరూ కలిపి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కుల సంఘాల సమావేశంలో ఏకవాక్య తీర్మానంగా ఓబీసీ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రంతో మాట్లాడి పార్లమెంట్లో బీసీ బిల్లుకు కృషి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ క్రింది ఓబిసి డిమాండ్లపై కుల సంఘాల సమావేశంలో పలువురు కుల సంఘాల నాయకులు ప్రసంగించడం జరిగింది. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్ట్ను తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు– హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతి లో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. కార్యక్రమంలోటి. అర్జున్ రావు,జక్కా శ్రీనివాస్ యాదవ్, కోసూరి ప్రహ్లాద్, దేరంగుల నాని, బెజవాడ గణేష్, దాసరి, శ్యాంసుందర్ శేషు, పీతాని ప్రసాద్, నూకాలమ్మ, రత్న ప్రసాద్, అబ్దుల్ కలాం, మద్దులూరు సుభాష్ యాదవ్ తోపాటు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
29 జనవరి 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా




# ‘మదగజరాజా’
## ఫుల్ అండ్ ఫుల్ ఎంటర్ టైనర్

విశాల్ సెన్సేషనల్ హిట్ ‘మదగజరాజా’ సినిమా సంక్రాంతి సందర్భంగా తమిళంలో విడుదలై భారీ విజయాన్ని సాధించింది. వరలక్ష్మి శరత్ కుమార్, అంజలి హీరోయిన్స్ గా సుందర్ సి దర్శకత్వంలో జెమిని ఫిల్మ్ సర్క్యూట్ నిర్మించిన ఈ సినిమా 50 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి, పండుగ సీజన్‌లో తమిళంలో నంబర్ వన్ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ యాక్షన్-కామెడీ ఎంటర్ టైనర్ సత్యకృష్ణన్ ప్రొడక్షన్స్ ద్వారా జనవరి 31న తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరోయిన్ అంజలి మాట్లాడుతూ.. ఇది మంచి కమర్షియల్ సినిమా. ఇందులో చేసిన క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేశాను. విశాల్ డియర్ ఫ్రెండ్. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. తను చాలా ఫన్ పర్శన్. ఈ సినిమా తమిళ్ లో పెద్ద హిట్ అయ్యింది. తెలుగు ఆడియన్స్ కి కూడా నచ్చుతుందని ఆశిస్తున్నాను. విశాల్ యాక్షన్, సంతానం కామెడీ, మ్యూజిక్, సుందర్ సర్ డైరెక్షన్ తో కలర్ ఫుల్ మూవీ ఇది. మూవీ లవర్స్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. థియేటర్స్ లో చూడండి. తప్పకుండా నచ్చుతుంది’ అన్నారు.

# ‘బద్మాషులు’- ఫస్ట్ లుక్



మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్ లో శంకర్ చేగూరి దర్శకత్వంలో ఓ హిలేరియస్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై బి. బాలకృష్ణ, సి.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కంప్లీట్ ఎంటర్ టైనర్ కి ‘బద్మాషులు’ అనే క్రేజీ టైటిల్ ని ఖరారు చేశారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. టైటిల్ డిజైన్ చాలా క్రియేటివ్ ఎట్రాక్ట్ చేస్తోంది. గ్రామీణ నేపథ్యంలో జరిగే హాస్య భరిత చిత్రమిది. ప్రతి సన్నివేశంలో కడుపుబ్బా నవ్వుకుని ఆ అనుభూతిని నలుగురు పంచుకునే చిత్రం. ఈ చిత్రంలోని ప్రతి పాత్ర మీ నిజజీవితంలో మీ ఊరిలోని మీరు కలిసిన వారిలాగే ఉంటూ నవ్విస్తుంటాయి. కథనం పరంగా నవ్విస్తూనే గొప్ప సందేశాన్ని ఇస్తుంది. ఈ చిత్రానికి తేజ కూనూరు సంగీతం అందిస్తున్నారు. వినీత్ పబ్బతి సినిమాటోగ్రాఫర్. గజ్జల్ రక్షిత్ కుమార్ ఎడిటర్.

# ‘నిదురించు జహాపన’
## గ్రిప్పింగ్ టీజర్

ప్రేమించుకుందాం రా, సూర్యవంశం, మనసంతా నువ్వే లాంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులని అలరించిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ ఆనంద్ వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఏఆర్ ఎంటర్ టైన్మెంట్స్ పై సామ్ నిర్మిస్తున్న యూనిక్ ఎంటర్ టైనర్ ‘నిదురించు జహాపన’. నవమి గయాక్, రోష్నీ సాహోతా హీరోయిన్స్



గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్ ని రిలీజ్ చేశారు. మనిషి నిద్రపోయే వరకు సైన్స్ అయితే నిద్రపోయాక ఏం జరుగుతుందనేది మాయ’ అనే వాయిస్ ఓవర్ మొదలైన టీజర్ చాలా గ్రిప్పింగా వుంది. కాన్సెప్ట్, స్క్రీన్ ప్లే లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్ అన్నీ చాలా యూనిక్ గా వున్నాయి. ఆనంద్ వర్ధన్ స్క్రీన్ ప్రజెన్స్ చాలా ఎట్రాక్టివ్ గా వుంది. ఆనంద్ వర్ధన్ నవమి గయాక్, రోష్నీ సాహోతా మధ్య లవ్ స్టోరీ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. డైరెక్టర్ ప్రసన్న కుమార్ దేవరపల్లి మైండ్ బెండింగ్ స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్ తో సినిమాని తీర్చిదిద్దారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. అనూప్ రూబెన్స్ బీజీఎం ఎమోషన్ ని మరింత ఎలివేట్ చేసింది. టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేసింది.

# పద్మభూషణ్ పురస్కారం పొందిన బాలకృష్ణని సన్మానించిన అఖండ 2 టీం



ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం పొందిన గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణని ‘అఖండ 2: తాండవం’ మూవీ టీం సెట్ లో సన్మానించింది. పద్మభూషణ్ పురస్కారం పొందిన తర్వాత బాలయ్య షూటింగ్ కు వచ్చారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బాలయ్య ను ఘనంగా సన్మానించారు. కేక్ ని కట్ చేసి తమ అభినందనలు తెలియజేశారు. బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘అఖండ 2: తాండవం’. ఇది వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతోంది. ఈ సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 25, 2025న దసరా సందర్భంగా థియేటర్ లో విడుదల కానుంది.

# L2ఇ ఎంపురాన్ టీజర్ మార్చి 27న థియేటర్‌లో విడుదల



ది కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ టైటిల్ పాత్రలో నటించి 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన చిత్రం ‘లూసిఫర్’. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా ‘%ూ%2ఇ ఎంపురాన్’ రూపొందుతోన్న సంగతి తెలిసిందే. మలయాళ, తెలుగు, హిందీ, కన్నడ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 27న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. కంటెంట్ సినిమాలతో పాటు.. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. లూసిఫర్, బ్రో డాడీ చిత్రాల తర్వాత మోహన్ లాల్, పృథ్వీరాజ్ కాంబినేషన్‌లో వస్తోన్న మూడో సినిమా ఇది. ఈ క్రేజీ మూవీతో జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ మలయాళ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. తొలి భాగం లూసిఫర్ హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచే సినిమా ఎలా ఉంటుందోనని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న L2ఇ ఎంపురాన్’ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లేలా మేకర్స్ ఆదివారం నాడు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ.. ‘ఈ చిత్రంతో మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న లైకా ప్రొడక్షన్స్‌కు స్వాగతం. వారికి ఈ ఎంపురాన్ సినిమా గొప్ప డెబ్యూ అవుతుందని ఆశిస్తున్నాను. మా సోదరుడు, మా నిర్మాత ఆంటోనీ పెరుంబవూర్ మొదటి నుంచీ ఈ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇస్తూనే వచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రయాణంలో ప్రతీ క్షణం ఆయన నాతోనే ఉన్నారు. మోహన్ లాల్ లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. ఈ ప్రయాణంలో ఆయన నాకెంతో సపోర్ట్ ఇచ్చారు. వాతావరణ పరిస్థితుల కారణంగా మోహన్ లాల్ ని ఓ వారం మొత్తం ఖాళీగా కూర్చోబెట్టాను. అప్పుడు ఆయన పరిస్థితిని అర్థం చేసుకున్నారు. సినిమా నిర్మాణం పైనే దృష్టి పెట్టమని చెప్పారు’ అని అన్నారు.

# రాజా మార్కండేయ ఆడియో



శ్రీ జగన్మాత రేణుకా క్రియేషన్స్, ఫోర్ ఫౌండర్స్ పతాకాలపై బన్నీ అశ్వంత్ దర్శకత్వంలో సామా శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం “రాజా మార్కండేయ”. “వేట మొదలైంది” అనేది ఉప శీర్షిక. గౌరిశెట్టి శ్రీనివాస్, బన్నీ అశ్వంత్ కో ప్రొడ్యూసర్స్. యస్ కె మీరావలి, రాయారావు విశ్వేశ్వరరావు, సత్యదీప్ సంగీతాన్ని అందించారు. ఈ చిత్రం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం జనవరి 27న హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఆత్మీయ అతిథుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ హీరో సుమన్, ప్రతాని రామకృష్ణ గౌడ్, హీరో తేజస్ వీరమాచినేని, హీరోయిన్స్ రోమి, దేవిక, ప్రత్యూష, దర్శకుడు బన్నీ ఆశ్వంత్, నిర్మాతలు సామా శ్రీధర్, పంజల వెంకట్ గౌడ్, సహ నిర్మాతలు గౌరిశెట్టి శ్రీనివాస్, మాజీ టూరిజం ఛైర్మెన్ శ్రీనివాస్ గుప్తా, హైకోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్, హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ, సామాజికవేత్త – ప్రొడ్యూసర్ డాక్టర్ మూసా అలీ ఖాన్, కటకం శ్రీనివాస్ గుప్తా, ఇన్నాఫేమ్ కవిరాజ్ దంపతులు, ప్రముఖ సామాజికవేత్త గంగాపురం పద్మా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చిత్రంలోని ఒక్కో పాటను విచ్చేసిన అతిధులు ఆవిష్కరించగా.. టీజర్ ను రాపోలు భాస్కర్ విడుదల చేశారు. సినిమా ట్రైలర్ ను హీరో సుమన్ రిలీజ్ చేశారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ.. “రాజా మార్కండేయ” సినిమా సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. టీజర్, ట్రైలర్ చూస్తుంటే మంచి కంటెంట్ ను నమ్ముకొని తీసినట్టు వుంది. అందరూ కొత్తవాళ్ళైనా సినిమాలో మంచి కథ వుందని అర్థం అవుతుంది. ఇలాంటి కొత్తవాళ్ళని ఎంకరేజ్ చేయాలి. అప్పుడే మంచి సినిమాలు వస్తాయి. చిత్రంలో శివయ్య పాట చాలా అద్భుతంగా ఉంది. రాబోయే శివరాత్రి పండుగకు ప్రతి దేవాలయంలో ఈ పాట మార్మోగుతుంది. ఈ చిత్రం మంచి విజయం సాధించి నిర్మాత దర్శకులకు మంచి లాభాలు రావాలి” అన్నారు.

# ‘తల’ ట్రైలర్




అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మరాజ్ హీరోగా రూపొందిన చిత్రం అంకిత నాన్సర్ హీరోన్ నటించింది. పి.శ్రీనివాస్‌గౌడ్ నిర్మాతగా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ రాధ రాజశేఖర్ వ్యవవహరించారు. రోహిత్ మిస్టర్ నోరో, సత్యం రాజేష్, ముక్కు అవినాశ్, విజ్జి చంద్రశేఖర్ రాజీవ్ కనకాల, ఇంద్రు కీలక పాత్రలు పోషించారు. మంగళవారం ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ గాండ్ ఈవెంట్ హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్లో జరిగింది. సోహైల్ హీరో అశ్విన్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ శివ స్వామి మాట్లాడుతూ.. ట్రైలర్ ఎంత బావుందో సినిమా అంతకు మించి ఉంటుంది.. ప్రతి సీన్‌లో ఎలివేషన్స్ ఉంటాయి. ట్రైలరలో చాలా తక్కువ చూపించాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఫిబ్రవరి 16న మీ ముందుకు వస్తున్నాం” అన్నారు. డి వెంకట్ మాట్లాడుతూ.. ‘అమ్మ రాజశేఖర్ సినిమాల ఇది వరకే చూసి ఉన్నారు. చాలా గ్యాప్ తీసుకుని మీ ముందుకు వస్తున్నారు. చాలా కసితో తల తాకట్టు పెట్టైనా హిట్ కొట్టాలనుకున్నారు. ఈ సినిమాను నిర్మించిన శ్రీనివాస్ గానికి, క్రూకి ప్రత్యేక కృత్తతలు. మీ బ్లెస్సింగ్స్ ఉండాలని కోరుకుంటున్నా” అన్నాడు. ఎస్తర్ మాట్లాడుతూ.. ఈ క్యారెక్టర్ మీరే చేయాలని చెప్పి నాతో నటింపజే శారు. ఈ సినిమా రాగిన లుక్ చాలా బావుంది. ట్రైలర్ నచ్చింది. అంకితను కూడా చాలా బాగా చూపించారు. సినిమా సక్సెస్ కావాలంటే ఒక్కరు పని చేస్తే చాలదు. ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించిన సినిమా ఈ ఈ సినిమా మా మమ్మీని హైదరాబాద్ కు తీసుకొచ్చి ఆమెతో కలిసి చూడాలని ఉంది. ప్రతి ఒక్కరూ సినిమా చూడండి మీ బ్లెస్సింగ్స్ కావాలి అన్నారు.

# ఇంకా “గగన” విహారం చేస్తున్నట్లుగానే ఉంది

“డాకు మహారాజ్‌లో నటించే అవకాశం రావడమే ఒక గొప్ప అవకాశం అనుకుంటే... ఆ చిత్రంలో బాలయ్యతో స్క్రీన్ షేర్ చేసుకోవడం, ఆయన ప్రశంసలు అందుకోవడం ఎప్పటికీ మర్చిపోలేనని” అంటోంది బాలనటి గగన గీతిక. “పిట్ట కొంచెం... కూత ఘనం” అనే సామెతను గుర్తు చేస్తూ... నాలుగున్నరేళ్ల ప్రాయంలోనే టిక్ టాక్ వీడియోస్ చేస్తూ ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించి... “లాయర్ విశ్వనాథ్” చిత్రంతో బాలనటిగా అరంగేట్రం చేసిన ఈ చిచ్చరపిడుగు..రెండవ మూవీ. “ఆర్.ఆర్.ఆర్, నారప్ప,18 పేజీస్, తెల్లవారితే గురువారం” తదితర చిత్రాలలో హీరోయిన్ల చిన్నప్పటి పాత్రలతో తన ప్రతిభకు మరింత సానబె ట్టుకుంది!! “90’S మిడిల్ క్లాస్ బయోపిక్, ది గ్రేట్ ఇండియన్ సూసైడ్, ప్రేమ విమానం” చిత్రాలలోనూ నటించి మెప్పించిన గగన.. ప్రస్తుతం “ఓదెల రైల్వే స్టేషన్-2” చిత్రంలో తమన్న చిన్నప్పటి క్యారెక్టర్ చేస్తోంది. సినిమాలు చేస్తూనే చదువును నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్న “గగన”కు ప్రేరణ తన తండ్రి శ్రీతేజ. సినిమా రంగంపై ప్యాషన్ తో ఇండస్ట్రీకి వచ్చిన శ్రీతేజ... కుటుంబానికి అండగా ఉంటూనే... సినిమా రంగంలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం యానిమేషన్ రంగాన్ని ఎంచుకుని... నటుడిగా తను కూడా తనకంటూ చిన్న ప్రత్యేకత సంపాదించుకునే దిశగా ముందుకు సాగుతున్నాడు. “హైదరాబాద్ డ్రీమ్స్” మూవీ లో లీడ్ రోల్ చేసి.. పలు మూవీస్ లో హీరో ఫ్రెండ్ క్యారెక్టర్స్ తో మెప్పించిన శ్రీతేజ్.. “కృష్ణతులసి, ఎద లోయలో ఇంద్రధనస్సు” వంటి ధారావాహికలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు!!



# బ్రహ్మాజీ ‘బాపు’ టీజర్ లాంచ్

క్రేజ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై సీనియర్ హాస్య నటుడు బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ‘బాపు’. ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. బలగం సుధాకర్ రెడ్డి, ఆమని, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు ప్రధాన పాత్రల్లో నిజ జీవిత ఘటనల ఆధారంగా దర్శకుడు దయా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని రాజు, సీహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచింది. ఈ




సందర్భంగా స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియా వేదికగా ‘బాపు’ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఓ ఇంటి పెద్ద చుట్టూ అల్లుకున్న కథతో ఈ సినిమాని రూపొందించారని టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఎమోషన్‌తోపాటు ఫన్, లవ్ అంశాలతో కూడిన టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. బ్రహ్మాజీ, బలగం సుధాకర్‌రెడ్డి మధ్య చావు గురించి జరిగే సంభాషణలతో టీజర్ ప్రారంభమవుతుంది.



# ‘ప్రేమిస్తావా’ ట్రైలర్ లాంచ్

ఆకాష్ మురళి, అదితి శంకర్(స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా ‘పంజా’ఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘ప్రేమిస్తావా’. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో ‘నేసిప్పాయా’ పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో కంటెంట్ ఉన్న సినిమాలకు కేరాఫ్‌గా నిలిచిన మైత్రీమూవీ మేకర్స్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు ముందుకొచ్చింది. గతంలోనూ ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను వేరే భాషల నుంచి తెలుగులో విడుదల చేసిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగువారికి నచ్చేలా డబ్ చేసి, తెలుగు నేటివిటీ ఎక్కడా దెబ్బతినకుండా టైటిల్‌ను కూడా తెలుగులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుని మరీ రిలీజ్ చేస్తోంది. ‘ప్రేమిస్తావా’ అనే చక్కటి తెలుగు టైటిల్‌తో జనవరి 30న ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్. ఈ నేపథ్యంలో తెలుగు ట్రైలర్ లాంచ్ వేడుకను మంగళవారం ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు మేకర్స్. ట్రైలర్ విషయానికి వస్తే ప్రేమజంట మధ్య లవ్, రిలేషన్ షిప్, గొడవలు ఇలా ఎంతో ఆసక్తికరంగా ట్రైలర్‌ను డిజైన్ చేశారు. ఇప్పటి వరకు వచ్చిన లవ్ స్టోరీస్‌కు డిఫరెంట్‌గా ఈ సినిమా ఉందని చెప్పేలా ట్రైలర్ ఉంది. ఆకాష్ మురళి ఎంతో అనుభవం ఉన్న నటుడిగా తొలి సినిమాతోనే అదరగొట్టాడని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఇక అదితి శంకర్ విషయానికి ప్రేమికురాలిగా తనలోని కొత్త కోణాన్ని చూపించారు. శరత్ కుమార్, ఖుష్బూ ఎమోషనల్ సీన్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్‌ను కట్ చేశారని తెలుస్తోంది. నిర్మాత స్నేహ బ్రిట్టో మాట్లాడుతూ..“ప్రేమిస్తావా మూవీకి అందరూ సపోర్ట్ చేయండి. విష్ణువర్ధన్ గారి స్టైలిష్ మేకింగ్ ఇందులో చూస్తారు. అదితి స్క్రీన్ మీద చాలా బబ్లీగా కనిపించి ఆకట్టుకుంది. ఆకాష్‌కి ఇది మంచి డెబ్యూ సినిమా. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌తో అసోసియేట్ అవడం చాలా సంతోషంగా ఉంది.”

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.